ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్

గురువారం 4 జనవరి 2018 | 20


10 పక్కాగా బాధ్యత

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఉత్తీర్ణతా శాతాన్ని పెంపొందించేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించింది. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కార్యా చరణ రూపొందించారు. ఈ ప్రణాళికను ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు అనుసరించేలా చర్యలు చేపట్టారు. గత ఏడాది పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో ఈ విద్యా సంవత్సరం ముందు నుంచే పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు పదిమందిని చదివించేలా ప్రణాళిక

ఉదయం, సాయంత్రం పునశ్చరణకు ప్రత్యేక తరగతులు

ప్రణాళికా బద్ధంగా కార్యాచరణ



7



7

'స్వచ్ఛ సర్వేక్షణ్'కు ఎంపికయ్యేనా!

- జిల్లాలో రెండు మునిసిపాలిటీలు
- నేడు వికారాబాద్‌కు కేంద్ర బృందం అధికారి రాక
- 6న తాండూరులో పర్యటన
- గ్రేడింగ్‌ల వారీగా మార్కుల కేటాయింపు
- చేపట్టిన కార్యక్రమాలతో బల్దియా సంసిద్ధం

వికారాబాద్‌లోని అంబేద్కర్ భవనంలో జిల్లా స్థాయి యువజనోత్సవాల సాంస్కృతిక పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా కళాకారులకు హార్మోనియం, తబలా, ఫ్లూట్ భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యం(గ్రూపు) జానపద సంగీతం(గ్రూపు), ఏకాంకిక నాటిక, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. జిల్లాలోని సుమారు 200 మంది కళాకారులు హాజరై ప్రదర్శన ఇచ్చారు.



19

పూడూరులో రాడార్ 11

ఆమెకే.. ఎందుకు?



381 ఎకరాల భూ కొనుగోలు లక్ష్యం 19 లో

4వేల జనాభా ఉంటే గ్రంథాలయం..



మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి

పట్లూర్ , సిరిపురం, కల్కోడ తదితర గ్రామాల్లో కొత్త లైబ్రరీలు

త్వరలో భవన నిర్మాణాల పనులు ప్రారంభం

గ్రూప్ 2, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణా తరగతులు

విద్యార్థులకు అందుబాటులో పుస్తకాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి

7

కేసీఆర్ పాలనను ఇతర రాష్ట్రాల సీఎంలు అనుసరిస్తున్నారు

ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కోట్లాది రూపాయల కేటాయింపు

కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఒరిగిందేమి లేదు

డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రి మహేందర్‌రెడ్డి

20

24గంటల విద్యుత్.. ఓ చరిత్ర



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

త్వరలో పరిగి బస్టాండ్ ఆధునికీకరణ

- రోజుకు రూ.28 లక్షల ఆదాయం
- డీవీఎం భవానిప్రసాద్



వికారాబాద్ అర్బన్: ఆర్టీసీ బస్‌స్టేషన్ల ఆధునీకీకరణలో భాగంగా జిల్లాలోని ఇప్పటికే తాండూరు బస్ స్టేషన్ అభివృద్ధి చేశాం. ప్రస్తుతం పరిగి బస్ స్టేషన్‌ను ఆధునీకరించే పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఆ తరువాత వికారాబాద్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం ఆర్టీసీ 50 శాతం నిధులు ఖర్చు చేస్తే స్థానిక ఎమ్మెల్యే 50 శాతం నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. మూడు డిపోల పరిధిలో రోజూ 269 బస్సులు ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ప్రస్తుతం పరిగి డిపోలో మొత్తం 85 బస్సులు ఉండగా, వాటిలో 65 ఆర్టీసీవి కాగా, 20 అద్దె బస్సులున్నాయి. తాండూరు డిపోలో మొత్తం 104 బస్సులు ఉండగా, వాటిలో ఆర్టీసీవి 74 బస్సులు కాగా, అద్దె బస్సులు 30 ఉన్నాయి. వికారాబాద్ డిపోలో మొత్తం 80 బస్సులు ఉంటే, వాటిలో 54 ఆర్టీసీ బస్సులు ఉండగా, 26 అద్దె బస్సులు ఉన్నాయి. ప్రయాణీకుల సౌలభ్యం కోసం తాండూరు నుంచి నాలుగు ఏసీ బస్సులను తిప్పడం జరుగుతోంది. ఈ డిపోలో 9 డీలక్స్, 9 ఎక్స్‌ప్రెస్, 73 పల్లె వెలుగు బస్సులు ఉన్నాయి. పరిగి డిపోలో 28 ఎక్స్‌ప్రెస్, 57 పల్లె వెలుగు బస్సులు ఉన్నాయి. మూడు డిపోలలో కలిపి 210 పల్లె వెలుగు బస్సులు తిరుగుతున్నాయి. బస్సులు రోజుకు 99 వేల కిలోమీటర్లు తిరుగుతూ ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ఒక రోజుకు మూడు డిపోల్లో ఆదాయం రూ.28 లక్షల వరకు సమకూరుతోంది. రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాకు చెందిన డిపోలు లాభాల్లో ముందు వరుసలో ఉన్నాయి. తాండూరు, పరిగి నుంచి దూర ప్రాంతాలైన గుడివాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, శ్రీశైలం, ఒంగోలు, కుంట, దంతెవాడ ప్రాంతాలకు బస్సులు నడిపిస్తున్నారు. అదే విధంగా జిల్లాలో పల్లె వెలుగు మినీ బస్సుల కోసం నాలుగు ప్రతిపాదనలు, సూపర్ లగ్జరీ కోసం మరో నాలుగు బస్సులు ప్రతిపాదనలు పంపించాం. ఆ బస్సులు వచ్చిన తరువాత ఆయా రూట్లలో ఈ బస్సులను నడుపుతాం. రవాణా శాఖా మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూరు బస్‌స్టేషన్‌లో నాలుగు ప్లాట్‌ఫామ్‌లను పునరుద్ధరించాం. పరిగి డిపో అభివృద్ధికి ఆ ప్రాంత ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి రూ.20 లక్షలు కేటాయించారు. ఈ నిధులకు మరో రూ.20 లక్షలు చేర్చి ఆ బస్టాండ్ ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నాం. అదే విధంగా వికారాబాద్ బస్టాండ్ ఆధునీకరణ కోసం కూడా కృషి చేస్తున్నాం. ఆర్టీసీ కొత్తగా చేపట్టిన ఆత్మీయ పలకరింపు అనే కార్యక్రమం జిల్లాలో కొనసాగుతోంది. ప్రయాణికులతో మాట్లాడే విధానం బస్సులోకి ప్రయాణీకులను పిలిపించుకుని ఎక్కించుకోవడం చేస్తారు. అలాగే ఈ ఆత్మీయ పలకరింపుతో ప్రయాణీకులకు దగ్గరయ్యే ఆలోచన చేస్తున్నాం. వికారాబాద్ బస్టాండ్ పట్టణానికి దూరంగా ఉన్నట్లు ఉండడం వల్ల అక్కడ ఒక హోంగార్డును నియమిస్తాం. బస్టాండ్ ఆవరణలో పార్కింగ్‌కు టెండర్ పిలిచి పార్కింగ్ ఏర్పాటు చేశాం. ఆర్టీసీ బస్టాండ్‌లో మినీ సినిమా హాల్స్ నిర్మాణమనేది ఇంకా మన జిల్లా వరకు రాలేదు. ప్రస్తుతం ఎంజీబీఎస్, జేబీఎస్ బస్‌స్టేషన్‌లలో ముందుగా ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలవడం జరిగింది. అక్కడ విజయవంతమైతే మన ప్రాంతంలో ఏర్పాటు చేసే అవకాశాలుంటాయి.

తప్పని.. తిప్పలు

- వణికిస్తున్న 44వ జాతీయ రహదారి
- రోడ్డెక్కాలంటే భయపడుతున్న జనం
- రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్
- పట్టించుకోని పోలీసులు, అధికారులు

మేడ్చల్: బోయిన్‌పల్లి టూ మేడ్చల్ 44వ నెంబర్ జాతీయ రహదారి అంటే గుర్తు పట్టని వారు ఉండరు. ఈ రోడ్డెక్కి బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ రావటానికి పట్టే సమయం 20 నిమిషాలు. ఇది ఒకప్పుడు.. ప్రస్తుతం పట్టే సమయం రెండు గంటలు. రోడ్డుపై పెరిగిన వాహనాల రద్ది ప్రస్తుతం వాహనాలు ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. మేడ్చల్ నుంచి నగరానికి వెళ్లాలంటే ప్రయాణీకులు నరకయతన అనుభవిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు రద్దీని నియంత్రించలేక చేతులెత్తేస్తున్నారు. మేడ్చల్ ప్రాంతం దినాదినాభివృద్ధి చెందుతోంది. బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ పట్టణం తూప్రాన్ మండలం వరకు గల జాతీయ రహదారికి ఇరువైపుల అనేక పశ్రమలు వెలువడ్డాయి. దీనికి తోడు కొత్త కాలనీలు ఏర్పడి పట్టణం అభివృద్ధి చెందిదుతోంది. దీంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు గణణీయంగా పెరిగాయి. కేవలం సరుకులు తరలించే వాహనాలతో కనింపించే రహదారిపై ప్రస్తుతం లారీల కన్న ఎక్కువ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు కనిపిస్తున్నాయి. దీంతో ఇక్కడ ఉదయం సాయంత్రం వేళల్లో పెద్దఎత్తున వాహనాలు రోడ్డుపై రావటంతో ట్రాఫిక్ నియంత్రణ లేకుంగా పోయింది. అదేవిధంగా మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని కాళ్లాకల్, మనోహరాబాద్, మాసాయిపూట ప్రాంతాల్లో చాలావరకు పరిశ్రమలు వెలిశాయి. దీనికి తోడు తూప్రాన్ మండలం కూచారం సమీపంలో ఆలోమోటీవ్ పార్క్ ఏర్పడి పెద్ద పరిశ్రమలు అక్కడికి చేరాయి. దీంతో ఈ పరిశ్రమలకు కార్మికులను తరలించే వాహనాలు, విద్యార్థులకు క ళాశాలలకు చేరవేసే బస్సులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వస్తున్నాయి. ఉదయం వేళల్లో మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వివిధ పాఠశాలలకు విద్యార్థులను తరలించే వాహనాలు నడుస్తున్నాయి. దీంతో ఇక్కడ రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు చేరి ముందుకు కదలని పరిస్థితి ఉత్పన్నమవుతోంది. పెరిగిన వాహనాల రద్దీతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య ఉండకూడదని పోలీసులు పలు చర్యలు తీసుకున్నా.. ప్రయోజనం చేకూరటం లేదని పలువురు పేర్కొంటున్నారు. బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు ఉన్న 44వ జాతీయ రహదారికి ఎలాంటి బైపాస్ లేకపోవటంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్యను నియంత్రించలేక పోతున్నామని పోలీసులు వాపోతున్నారు.



ఫోకస్



ట్రాఫిక్ నియంత్రణ లేని కూడలి

కూడళ్లతోనే ట్రాఫిక్ సమస్య..

జాతీయ రహదారిపై ముఖ్య కూడళ్ల వద్ద ఇష్టానుసారంగా ప్రైవేటు వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు జామ్ అవుతోంది. సుచిత్రా సర్కిల్, దూలాపల్లిసర్కిల్, మేడ్చల్ చెక్‌పోస్ట్ సర్కిల్ వద్ద ట్రాఫిక్‌జామ్ అయి వాహనాలు గంటల తరబడి ముందుకు వెళ్లడం లేదు. ఆయా సర్కిళ్ల వద్ద కిలోమీటర్ల తరబడి వాహనాలు నిలిచి పోతున్నాయి. ఈ మూడు సర్కిల్‌లు వచ్చాయంటే రహదారిపై వాహనం నిలుపుకుని వేచి ఉండాల్సిందే. ముఖ్యంగా జాతీయ రహదారిపై నడిచే వాహనాలను త్వరగా ముందుకు వేళ్లేందుకు సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవటంతో ట్రాఫిక్ జామ్ అవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. మేడ్చల్ చెక్‌పోస్టు, సుచిత్ర సర్కిల్ వద్ద ట్రాఫిక్ నియంత్రించే పోలీసులు కాస్త అలసత్వం వహించినా.. గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. ప్రధానంగా సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని వాహనదారులు అంటున్నారు. సాయంత్రం 5 నుంచి 7 వరకు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటోందని వాహనదారులు పేర్కొంటున్నారు.



మేడ్చల్ జాతీయరహదారిపై నిలిచిన వాహనాలు

మహిమల అమ్మ.. కట్ట మైసమ్మ

భక్తి



ఆలయ మూలవిరాట్ మైసమ్మ తల్లి

ఆమనగల్లు: పట్టణంలోని సురసుముద్రం చెరువుకట్టపై కొలువుదీరిన మైసమ్మ తల్లి మహిమ గల అమ్మగా ప్రసిద్ధిగాంచింది. కోరికలు తీర్చే కొంగుబంగారంగా నిలిచింది. శక్తి స్వరూపిణిగా వెలుగొందుతోంది. దశాబ్దాల క్రితం చెరువు కట్ట నిర్మించినప్పుడు కట్టపై భాగంలో మైసమ్మ రాతి విగ్రహాన్ని పత్రిష్టించారు. అక్కడే ఆమనగల్లు, మంగళపల్లి, విఠాయిపల్లి, చెర్యూకర్ తదితర గ్రామాల భక్తులు పూజలు నిర్వహిస్తూ వచ్చారు. 1990లో దివంగత ఆర్‌ఐ సత్తయ్య అమ్మవారికి చిన్న ఆలయాన్ని నిర్మించాడు. 2001లో ఆమనగల్లు పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య సంఘం దాతల సహకారంతో మండప నిర్మాణం, కట్టపై ముఖద్వార నిర్మాణం చేపట్టి ఆలయాన్ని అభివృద్ధి చేశారు. అనతికాలంలోనే మైసమ్మ ఆలయం అభివృద్ధి చెందింది. ప్రతి మంగళ, గురు, శుక్ర, ఆదివారాల్లో ఇక్కడ ప్రత్యేక పూజలు కొనసాగుతాయి. దసరా పండుగ సందర్భంగా మైసమ్మ ఆలయంలో నవరాత్రోత్సవాలు దేదిప్యమానంగా నిర్వహిస్తారు. ప్రతిఏటా శ్రావణమాసంలో కట్టమైసమ్మ బోనాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. శ్రీనివాసాచారి పూజారి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు.

11వ వేతన సవరణ కమిటీని ఏర్పాటు చేయాలి

ఉద్యోగపర్వం

కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



ఆమనగల్లు: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన 11వ వేతన సవరణ కమిటీని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం 10వ పీఆర్సీ కాలపరిమితి 2018 జూలైతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే పీఆర్సీ అమలులో ఆటంకాలు కలుగకుండా వెంటనే కమిషన్‌ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి పెరిగిన జీవన వ్యయాలకనుగుణంగా నూతన పీఆర్సీని అమలు చేయాలి. పీఆర్సీ కమీషన్ జాప్యం వల్ల ఇప్పటికే లోగడ ఒక పీఆర్సీని కోల్పోయాం. దీని ద్వారా ఉద్యోగ, ఉపాద్యాయులకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు పొందలేక నష్టపోయారు. ఈ నేపథ్యంలో వారి ఆశయాలకు అనుగుణంగా 2018 జూలై 1 అయిన నిర్ణిత గడువులోపు ప్రభుత్వం పీఆర్సీని రూపొందించాలి. కమిటీని నియమించే వరకు నూతన సంవత్సరం జనవరి నుంచి బేసిక్‌పై 30 శాతం ఇంటిరీయం రిలీఫ్ అందించాలి. కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత నెలల తరబడి కాలం పడుతోంది. కాబట్టి ముందస్తుగానే కమిటీ ఏర్పాటు చేస్తే పదవీ విరణమ పొందేవారికి ప్రయోజనం చేకూరుతుంది.

వికారాబాద్‌లో పతంగుల షాపు దగ్ధం

అనంతగిరి: అనుమానాస్పద స్థితిలో గాలి పటాల షాపు కాలిపోయిన సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. వికారాబాద్ పట్టణానికి చెందిన శశికళ రానున్న సంక్రాంతి పండగ సందర్భంగా గాలి పటాలు విక్రయించేందుకు ప్రతి సంవత్సరంలాగే దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో షాపు కాలిపోయింది. బుధవారం శశికళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.10వేలు నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. శశికళ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

'ప్లాస్టిక్ బ్యాగులు వినియోగిస్తే రూ.5 వేల జరిమానా'

వికారాబాద్ అర్బన్: తమ తనిఖీల్లో ప్లాస్టిక్ క్యారీ పట్టుబడితే సంబంధిత వ్యాపారులకు రూ.5 వేలు, ఆపైన జరిమానా విధిస్తామని మునిసిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు హోటళ్లు, దుకాణాలు, హోల్‌సేల్, కిరాణా దుకాణాల్లో మునిసిపల్ అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ బ్యాగులు కలిగి ఉన్న వారికి రూ.2,500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ పట్టణంలోని దుకాణాల్లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు పట్టుబడితే విక్రయిస్తే రూ.5 వేలు, అంతకంటే ఎక్కువ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్సీ



కళాశాల పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

నవాబుపేట: విద్యారంగాన్ని అభివృద్ధి పరిచేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి కళాశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కళాశాలకు ప్రహరి గోడ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలు నిర్మిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. కేజీ టు పీజీ ని సైతం ప్రభుత్వం నెరవేర్చే క్రమంలో ఉందన్నారు. గతంలో కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సౌకర్యాలు పెరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు న్యాయ అవగాహన సదస్సు

వికారాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5వ తేదీల్లో వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారని జిల్లా మహిళా, శిశు, వికలాంగ, వృద్ధుల సంక్షేమాధికారి జ్యోత్స్న తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ త్రిపురాన వెంకటరత్నం ప్రారంభించనున్నట్లు ఆమె చెప్పారు.

'సావిత్రీబాయిపూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి'

పరిగి: ప్రతి మహిళ సావిత్రీబాయిపూలేను స్ఫూర్తిగా తీసుకొని విద్య పట్ల చైతన్యవంతులను చేయాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి సూచించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు లాల్‌కృష్ణ అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయిపూలే 187వ జయంతిని పురస్కరించుకుని పరిగిలోని మండల పరిషత్‌లో మహిళ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే ఉపాధ్యాయులకు శాలువా, పూల మాలలతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలేకాదని, గొప్ప సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. చట్ట సభల్లో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలో కాంగ్రెస్పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. అందరి సహకారంలో పరిగిని ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తానని తెలిపారు. వచ్చే ఏడాదినాటికి పరిగిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, దోమ, పరిగి ఎంఈవోలు హరిశ్చందర్, కె.అంజిలయ్య, పరిగి సర్పంచ్ విజయమాల,ఉప సర్పంచ్ ఎదిరె పద్మ, టీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్తయ్య, బీసీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు శివసిద్ధార్థ, సీపీఎం కార్యదర్శి వెంకటయ్య, బీసీ సంఘం పరిగి మండల అధ్యక్షుడు పి.చిన్ననర్సింహులు, టిఎంటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుగ్గయ్య, పరిగి తాలుకా అధ్యక్ష,కార్యదర్శులు కె.వెంకటయ్య, బిచ్చన్న, పిఆర్‌టియూ రాష్ట్ర కార్యదర్శి సి.రామాంజనేయులు, పరిగి మండల అధ్యక్ష,కార్యదర్శులు విజయ్‌కుమార్, ఎండీ ఉస్మాన్‌అలీ, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, టిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు జి.అనూష, కాంగ్రెస్ నాయకులు టి.వెంకటేష్, డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, లాల్‌కృష్ణ తదితరులు

నవాబుపేట మండలంలో..

నవాబుపేట: మహిళలు చదువుకోవద్దు అనే సాంఘీక దురాచారం ఉన్న సమయంలో వారు కూడా చదువుకోవాలి అని పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రిబాయ్ పూలే అని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్వర్ స్వామి అన్నారు. బుధవారం నవాబుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయ్ పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యాపకులు సురేశ్వర్ స్వామి

'జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి'

జనవరి మూడవ తేదీని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సావిత్రి బాయ పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు రాములు పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం

» ఒకేనెలలో రూ.30లక్షల రాయల్టీ వసూళ్లు
» నాపరాయి అక్రమ రవాణాకు చెక్



నాపరాతి గనిలో లారీలో లోడింగ్ చేస్తున్న దృశ్యం



చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న సిబ్బంది(ఫైల్)

తాండూరు: తాండూరు మండలం గౌతాపూర్ వద్ద ఉన్న చెక్‌పోస్టు వద్ద మైన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయడంతోపాటు వివిధయంమూన్ చౌరస్తా, లక్ష్మీనారాయణపూర్, కొత్లాపూర్ వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం వల్ల మైన్స్ ఆదాయం పెరిగింది. రాయల్టీ లేకుండా గతంలో అక్రమంగా నాపరాయి తరలించడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడేది. ఉన్న చెక్‌పోస్టు పటిష్టం, కొత్త చెక్‌పోస్టుల ఏర్పాటుతో ఒక్కనెలలోనే రూ.30లక్షల రాయల్టీ రూపేణ వసూలైంది. గతంలో నెల రూ.8లక్షలు మించి రాయల్టీ వసూలు జరిగేది కాదు. గతనెల 15న కొత్త చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. నాపరాతి గనుల నుంచి పాలిషింగ్ యూనిట్లకు నాపరాయిని తరలిస్తే లారీకి రూ.800ల చొప్పున, పాలిషింగ్ చేసిన నాపరాయిని వివిధ ప్రాంతాలకు తరలిస్తే లారీకి రూ.200ల నుంచి రూ.3వేల మేరకు రాయల్టీ వసూలు చేయాల్సి ఉంది. ప్రస్తుతం ప్రతి ఏడాది నాపరాయిపై రాయల్టీ రూ.1కోటి వరకు వసూలైంది. మైన్స్ అధికారులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసి కట్టుదిట్టంగా రాయల్టీ వసూలు చేస్తే ఏడాదికి రూ.3కోట్ల మేరకు వసూలవుతుంది. మంత్రి చైర్మన్‌గా ఉండే జిల్లా ఖనిజాభివృద్ధికి వచ్చిన నిధులను విద్య, వైద్య, వాతావరణ కాలుష్య నివారణ, స్త్రీ శిశు సంక్షేమంకు వ్యయం చేసుకుంటారు. రాయల్టీ వసూళ్ల పకడ్బందీ చేయడంతో దళారులకు బ్రేక్ పడింది. గతంలో లారీకి రూ.2వేల చొప్పున వసూలు చేసుకొని చెక్ పోస్టు సిబ్బంది కళ్లు కప్పి నాపరాయి లారీలను వివిధ ప్రాంతాలకు తరలించే వారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడేది. తనిఖీల ముమ్మరంతో రెండింతలు రూ.3కోట్లు రాయల్టీ రూపేణ ఈ ఏడాది ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు.

'కొత్త బస్సుల కోసం ప్రతిపాదనలు పంపండి'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

అనంతగిరి: కొత్త బస్సుల కోసం ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే సంజీవరావు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆర్‌టీసీ రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిపోలో మొత్తం పల్లెవెలుగుకు సంబంధించిన పాత బస్సులే ఉన్నాయన్నారు. అదే విధంగా ఎక్స్‌ప్రెస్ బస్సులు లేవన్నారు. అందువల్ల రెండు పల్లె వెలుగు, రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులు అదనంగా కొత్త వాటి కొసం ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రతి పాదనలు పంపితే రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో మాట్లాడి కొత్త బస్సులు మంజూరు చేయిస్తామన్నారు. అదే విధంగా ప్రతి గ్రామానికి సమయానికి బస్సులు నడపాలని సూచించారు. రూట్ సర్వేనిర్వహించి వెంటనే అవసరం ఉన్న గ్రామాలకు బస్సులు నడపాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సమయానికి బస్సులు నడిపేలా చూడాలన్నారు. వికారాబాద్ డిపో నుండి ఏసీ బస్సులు నడిపే విధంగా మంత్రి దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీవీఎం భవానీ ప్రసాద్, రీజనల్ మేనేజర్ యాదగిరి, డిపో మేనేజర్ హరి తదితరులు పాల్గొన్నారు.

పరిగి

రేపు వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌ల జారీ

పూడూరు: పూడూరు మండల సెర్ప్ కార్యాలయంలో వికలాంగులకు ఉచిత బస్సు పాస్‌ల మంజూరు కోసం ఈ నెల 5న దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని సెర్ప్ ఏపీఎం కొమురయ్య ఓ ప్రకటనలో తెలిపారు. సెర్ప్, ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ శిబిరానికి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత గల వికలాంగులు సదరన్ సర్టిఫికెట్స్, ఆధార్‌కార్డు, 2 పోటోలతో హాజరుకావాలన్నారు. అదే విధంగా ఆర్టీసీ సంస్థకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 30 చెల్లించాలన్నారు.

'పూలే అందరికీ ఆదర్శప్రాయురాలు'

పరిగి: భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలి 187వ జయంతిని బుధవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. పరిగిలోని కొడంగల్ చౌరస్తాలో సావిత్రిబాయిపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జేఏసీ, బీసీ సంఘం, సీపీఎంలతోపాటు ఆయా విద్యాసంస్థల్లో పూలే జయంతిని జరుపుకున్నారు. మహిళల విద్యకోసం ఆమె చేసిన ప్రయత్నాలు, సేవలను కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్, జేఏసీ అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్, టీవీవీ జిల్లా ప్రధానకార్యదర్శి జి.వెంకట్‌రాంలు, సీపీఎం కార్యదర్శి ఎం.వెంకటయ్య మాట్లాడుతూ, సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో డీబీఎఫ్ కార్యదర్శి మొగులయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టి-మాస్ నాయకులు


దిర్సంపల్లి గ్రామంలో..


కులకచర్ల చౌరస్తాలో..


మన్నెగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

దోమలో...

దోమ: సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా ఆయా గ్రామాల్లో విగ్రహాలకు, చిత్ర పటాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. బుధవారం మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ఆమె విగ్రహానికి, దోమ ప్రధాన చౌరస్తాలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఐనాపూర్ గ్రామ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలుకు సన్మానం చేశారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

కులకచర్లలో...

కులకచర్ల: మండల పరిధిలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కులకచర్ల చౌరస్తాలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు మాట్లాడారు. దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా పాఠశాలలు ఏర్పాటు చేసి పలువురికి విద్యాభ్యాసం నేర్పిన మహనీయురాలు జ్యోతిరావు పూలే అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ నాయకుడు రాములు, పీరంపల్లి రాజు, ఎంపీటీసీ-1 కృష్ణయ్యగౌడ్, సర్పంచ్ జానక్‌రాం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. చౌడాపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. వీరాపూర్ పాఠశాలలో వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

పూడూరులో...

పూడూరు: సావిత్రి బాయి పూలే సేవలు యావత్ మహిళాలోకం మరువలేనివని మన్నెగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్న పేర్కొన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో పీఆర్టీయూ నాయకులు, విద్యార్థులతో కలిసి ఆమె జయంతి వేడుకలు జరుపుకున్నారు.

మరికల్‌లో కొనసాగుతున్న
ఆందోళన

కులకచర్ల: పాలమూరు జిల్లాలో విలీనమైన గ్రామాలు కులకచర్ల మండలంలో కొనసాగాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాండురంగయ్య తెలిపారు. మరికల్‌లో చేపడుతున్న ఆందోళన రోజు రోజుకు ఉధృతం అవుతుంది. బుధవారంకు 17వ రోజుకు చేరుకుంది. విద్యార్థులతో మరికల్‌లో ఊరేగింపు నిర్వహించి చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాలో విలీనమైన గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు నర్సింహులు, రామ్మోహన్‌శర్మ, శ్రీనివాస్, సత్తెయ్య, కృష్ణచారి, నరేందర్ పాల్గొన్నారు.

కడ్మూర్‌లో సీసీ రోడ్డు
నిర్మాణ పనుల ప్రారంభం

పూడూరు: 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు కడ్మూర్ సర్పంచ్ శంకరాచారి పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండల పరిధిలోని కడ్మూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన మిట్టకంకల్ ఎస్సీ కాలనీలో ఆయన సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.


పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

వికారాబాద్‌లో బుధవారం జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయ దుస్తులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచారు. పలువురు అధికారులు విద్యార్థులను అభినందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలవరలక్ష్మి తెలిపారు. - కులకచర్ల



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందుంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, రామక్రిష్ణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మన్నెగూడ పాఠశాలలో ఆ సంఘ సభ్యులతో కలసి క్యాలెండర్ విడుదల చేశారు.
- పూడూరు



'విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో హరిశ్చందర్

దోమ: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మెరుగైన విద్య, నాణ్యత గల భోజనం అందిస్తున్నారా..? అని చూడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్య కమిటీపై ఎంతైనా ఉందని ఎంపీపీ వెంకటయ్య, ఎంఈవో హరిశ్చందర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్‌లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రత్యూష, ఆయా పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

కులకచర్లలో..

కులకచర్ల: పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ అరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు. బుధవారం కులకచర్లలో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్‌లకు ఒక్క రోజు శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధి పట్ల ఎస్ఎంసీ చైర్మన్‌లు పూర్తి బాధ్యత చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజప్ప, నాగరాజు పాల్గొన్నారు.

'24 గంటల విద్యుత్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే'

కులకచర్ల: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా అందిస్తూ దేశ చరిత్రలోనే సీఎం కేసీఆర్ నిలిచిపోయారని ఎంపీపీ అరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ పరిధిలో ఓ రైతు వ్యవసాయ బోరు దగ్గర సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు రాజప్ప, నాగరాజు, పాంబండ దేవాలయ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచ్‌లు రామలింగం, నర్సింహులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో సీఎంకేసీఆర్‌కు క్షీరాభిషేకం

పరిగి: దేశ చరిత్రలోనే తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇస్తున్న సందర్భంగా బుధవారం పరిగిలోని మాజీ ఎమ్మెల్యే కె.హరీశ్వర్‌రెడ్డి నివాసగృహంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కె.శ్యాంసుందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీన్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, రవికుమార్, అనూష పాల్గొన్నారు.


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

» ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పరిగి: పరిగి వయా నస్కల్-వికారాబాద్ డబుల్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. రేండేళ్లుగా రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుత్ను విషయంపై బుధవారం ఎమ్మెల్యే టీఆర్ఆర్ నస్కల్ ప్రాంతంలో రోడ్డు పనులను పరిశీలించారు. ఆర్అండ్‌బీ డీఈఈ ప్రభాకర్‌తో మాట్లాడారు. రెండేళ్ళుగా జాప్యం జరగడం ద్వారా రాకపోకలకు ఇబ్బందులతోపాటు, రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోని పంటలకు కూడా తీవ్రంగా నష్టం జరుగుతుందని తెలిపారు.

రూ.56 లక్షలతో ఆర్టీసి బస్‌స్టేషన్ ఆధునీకరణకు చర్యలు

పరిగిలోని ఆర్టీసి బస్‌స్టేషన్‌ను రూ.56 లక్షలతో ఫ్లాట్‌ఫామ్ విస్తరణ పనులు చేపడుతున్నట్లు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పరిగి బస్‌స్టేషన్‌లో డీఎం మోహన్‌రావు, విద్యార్థులు, ప్రయాణికులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ, నలబై ఏళ్ల క్రితం అప్పటి మాజీ మంత్రి ఆహ్మద్ షరీఫ్ హయాంలో బస్టాండ్ నిర్మాణం జరుగగా ఇప్పటి వరకు ఏలాంటి మరమ్మతులు చేపట్టలేదని తెలిపారు. తాను స్వయంగా పలుమార్లు బస్టేషన్ సందర్శించానని, సమస్యను గుర్తించి ఎమ్మెల్యే నిధులతోపాటు, ఆర్టీసి నిధులను అనుసంధానం చేసి రూ.56 లక్షలు మంజూరి చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎం మోహన్‌రావు, ఆంజనేయులు, చిన్ననర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాసం పూజలు



కొడంగల్: ధనుర్మాసం ప్రత్యేక పూజలు ప్రతి రోజు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నెల రోజుల పాటు కొనసాగే ధనుర్మాస పూజా కార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తూ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు. పూజా కార్యక్రమాల్లో ఆలయధర్మకర్తలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



కొడంగల్‌లో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

కొడంగల్: మహిళల విద్యాభివృద్ధి కోసం పోరాటం కొనసాగించి వీరవనితగా పేరొందిన సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశంలో మొదటి అభ్యుదయురాలు, ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే సామాజిక విప్లవ వనితగా పేరొందినట్లు ఆమె సేవలను కొనియాడారు. ప్రభుత్వం ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొదటి భారతీయ మహిళా అక్షరాస్యురాలు, ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా పేరుగాంచారన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కాశీనాథ్, అశోక్, వెంకటయ్య, కృష్ణంరాజు, శంకర్‌నాయక్, రాజునాయక్, బసప్ప, సాయలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యకు పునాది వేసిన వనిత..



బొంరాస్‌పేట్‌లో సావిత్రీబాయికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్ : భారతదేశంలో మొట్టమొదటి సారిగా మహిళా విద్యకు పునాది వేసిన వీర వనిత సావిత్రీబాయి పూలే అని ఎంఈవో రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేగడిమైలారం ఉన్నత పాఠశాలల్లో ఆమె జయంతి వేడుకలను జరుపుకున్నారు. భారతదేశంలో మొదటి సారిగా స్త్రీ విద్యకు 1848లో ఆమె మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి, అనంతరం 52 పాఠశాలల వరకు పెంచిన ఘనత ఆమెదే అన్నారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు శ్రీప్రియ, లక్ష్మీదేవి, లక్ష్మీ, విజయలక్ష్మీ, ఉమాదేవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

‘మిషన్‌భగీరథ పనులు చేపట్టాలి’

కొడంగల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మిషన్ భగీరథ పనులను పర్సాపూర్ గ్రామంలో చేపట్టాలని టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంజద్ కోరారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కొడంగల్‌లో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీకి మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు గ్రామంలో మిషన్ భగీరథ పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ట్యాంకు నిర్మాణంలో స్థలం వివాదం చూయిస్తూ పనులను వాయిదా వేస్తున్నారని గ్రామస్థులు మొగులప్ప, బుగ్గప్ప, మల్లప్ప, లక్ష్మయ్య తదితరులు వివరించారు.



డిప్యూటీ సీఎంకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

సీపీఎం నాయకుల వినతి...

దౌల్తాబాద్ : మండల పరిధిలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందించినా స్థలాలను చూయించలేదని సీపీఐ జిల్లా నాయకులు ఇందనూర్ బషీర్ తదితరులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను చూయించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన ఉప ముఖ్యమంత్రి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సమావేశానికి తరలిన మైనార్టీలు

దౌల్తాబాద్: కొడంగల్‌లో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ సమావేశానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీఆర్ఎస్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ, వివిధ వాహనాల్లో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమను ఎన్నడూ పట్టించుకోలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం అందించడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రమోద్‌రావు, మోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, జాకీర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి : ఎంపీపీ



విద్యార్థులకు బెడ్లు అందిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట్: విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ మెరుగు మంగమ్మ సూచించారు. బుధవారం తుంకిమెట్ల గ్రామ పరిధిలోని బొట్లవని తండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు బెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సౌకర్యాలు లేని కాలంలోనే మహానుభావులు ఎందరో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిం చి ఉన్నత శిఖరాలకు ఎదిగినట్లు వివరించారు. అలాంటి మహా పురుషులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పట్టుదల, కృషితో చదువుపై ఏకాగ్రతను సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ, వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, ఎంపీటీసీ మోతిబాయి, వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిలుముల్‌మైలారంలో టీజేఏసీ నూతన కమిటీ ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

బొంరాస్‌పేట్: నూతన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు విద్యలో సమాన అవకాశాలను కల్పించేందుకు హామీ ఇచ్చిన కేజీ టు పీజీ విద్య ఏమైందని టీజేఏసీ తాలూకా కన్వీనర్ అంగడిరైచూర్ కిష్టప్ప ప్రశ్నించారు. మంగళవారం ఆయన చిలుముల్‌మైలారం గ్రామంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల టీజేఏసీ చైర్మన్ శైలేంధర్‌ఠాగూర్ నేతృత్వంలో గ్రామ కమిటీ చైర్మన్‌గా రాములు, గౌరవ చైర్మన్‌గా రాంచందర్, కన్వీనర్‌గా అనంతరాములు, కో ఆర్డినేటర్‌గా సాయిలు, అధికార ప్రతినిధి బాలప్పతో పాటు మరి కొంత మందిని టీజేఏసీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బొంరాస్‌పేట్ టీజేఏసీ మండల నాయకులు గౌరారం గోపాల్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంకు ఓయూ జేఏసీ నేతల శుభాకాంక్షలు



కోదండరాంకు పుష్పగుచ్ఛం నాయకులు

దౌల్తాబాద్: ప్రొఫెసర్ కోదండరాంకు ఓయూ జేఏసీ నాయకులు రెడ్డి శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో కోదండరాం స్వగృహంలో ఆయన్ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నాయకులు నాగరాజ్, శరత్, సంజయ్, వెంకట్ ఉన్నారు.

విహారయాత్రలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు

కొడంగల్: విద్యార్థులు విద్యాభివృద్ధితో పాటు సృజనాత్మకను పెంపొందించేందుకు విహార యాత్రలు ఎంతో దోహదం చేస్తాయని పాఠశాల నిర్వహకులు బిచ్చయ్యగుప్త అన్నారు. బుధవారం విహారయాత్రలో భాగంగా మండల పరిధిలోని రుద్రారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాలు అనంతగిరిలో పద్మనాభస్వామి, భూకైలాస్‌తో పాటు జుంటుపల్లి, కోట్‌పల్లి ప్రాజెక్టులను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కోట్‌పల్లి ప్రాజెక్టు దగ్గర విద్యార్థులు

‘యాదవులు కేసీఆర్‌ను మర్చిపోలేరు’



మంత్రి తలసానికి శుభాకాంక్షలు తెలుపుతున్న యాదవులు

బొంరాస్‌పేట్: గొల్ల కురుమ యాదవులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికీ యాదవులు మర్చిపోలేరని అఖిల భారత యాదవ సంఘం నాయకులు రమేశ్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం హైదరాబాద్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆసంఘంనాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకట్‌యాదవ్, కృష్ణయాదవ్, నర్సిములు, రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



పరామర్శిస్తున్న నరేందర్‌రెడ్డి

కొడంగల్: అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి తల్లి శివమ్మ మృతి చెందడంతో మాతృవియోగం కలిగింది. దీంతో బుధవారం ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మాజీ జడ్పీటీసీ భాస్కర్, మధుయాదవ్ తదితరులు రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.

టీ-మాస్ గ్రామ కమిటీ ఎన్నిక

తాండూరు రూరల్: మండల పరిధిలోని చెంగోల్ గ్రామంలో బుధవారం టీ-మాస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా చకలి వీరప్ప, కన్వీనర్‌గా బాలప్ప, కో-కన్వీనర్‌గా రమేష్, గోరెప్ప, యాదప్ప, కమిటీ సభ్యులుగా కుర్వ బాలప్ప, బసప్ప, ఎల్లప్ప, ఆశన్న, కె.బాలప్ప, రాములు, గోపాల్, రవి, శ్రీనివాస్‌తోపాటు మరో పది మందిని ఎన్నుకున్నారు.

వికారాబాద్

'తక్కువ నీటితో పంటల సాగు చేపట్టాలి'

మోమిన్‌పేట : రైతులు పంటల సాగు మెళకువలను పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త రాగమయ్య అన్నారు. బుధవారం మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో ఆత్మ సౌజన్యంతో పీఎంకేవై ద్వారా రైతులకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలకు నీరు అందించడానికి మెళకువలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలను పాటిస్తూ పంటలు పండించుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుణ్యమ్మ, వ్యవసాయ ధికారులు హిమబిందు, మాధవి, మండల ఏఈవో రమణి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ వికారాబాద్‌గా మార్చాలి

మునిసిపల్ చైర్మన్ సత్యనారాయణ



వెంకటాపూర్ తండాలో పర్యటిస్తున్న మునిసిపల్ చైర్మన్, కమిషనర్

వికారాబాద్ అర్బన్ : వికారాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ వికారాబాద్‌గా మార్చాలని మునిసిపల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని వెంకటాపూర్‌తండా, సుభాష్‌నగర్ కాలనీలో పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అందరూ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో వికారాబాద్ మునిసిపాలిటీ ఎంపికైతే కేంద్రం నుంచి నిధులు వచ్చే అవకాశం ఉంటుందని కావున దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కిషన్ నాయక్, శానిటేషన్ జవాన్లు వినోద్ తదితరులు ఉన్నారు.

తన్వికి సన్మానం



కూచిపూడి నృత్యం బహుమతి సాధించిన విద్యార్థి తన్వి

వికారాబాద్ అర్బన్ : పాశ్చాత్య సంస్కృతికి పరుగులు తీస్తున్న నేటి సమాజంలో మన కళకు ప్రాణం పోసి మేమున్నాం అని చాటిచెప్పి జిల్లా పేరును దేశ రాజధాని వరకు తీసుకెళ్లిన తన్వీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని సిద్ధార్థ పాఠశాల డైరెక్టర్ బద్రినాథ్, కరస్పాండెంట్ వేణుగోపాల్‌లు అన్నారు. బుధవారం వారు ఢిల్లీలో స్మృతి సంకలన్ పోటీల్లో కూచిపూడి నృత్యంలో బహుమతి సాధించిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 29నుంచి జనవరి 1వరకు జరిగిన పోటీల్లో జూనియర్ విభాగంలో కూచిపూడి నృత్యంలో తన్వీ పాల్గొని బహుమతి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఏవో జి.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రభావతి, చంద్రకళ, సునీత, ప్రియాంకలు పాల్గొన్నారు.

సామాజిక సమరయోధురాలు సావిత్రీబాయి

సమతా సైనిక్‌దళ్ దక్షిణ భారతదేశ కన్వీనర్ రవీందర్ బుద్ధ

మోమిన్‌పేట : సామాజిక సమరయోధురాలు సావిత్రీబాయి అని సమతా సైనిక్‌దళ్ దక్షిణ భారతదేశ కన్వీనర్ రవీందర్ బుద్ధ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, బుద్ధ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అట్టడుగువర్గాల్లు, మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించిన ఆనాటి సమాజంలో సామాజిక కట్టుబాట్లు, బ్రాహ్మణ సాంప్రదాయాన్ని అధిపత్య వర్గాలకు ధిక్కరించి మొట్టమొదటి బహుజనులకు విద్య నేర్పిన సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. కుల, మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి, ఆధునిక విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యమని ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త రాములు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తలారి ఆనంద్, మాజీ సర్పంచ్ మీసేపల్లి అనంతయ్య, ప్రధానోపాధ్యా యులు మల్లేశం పాల్గొన్నారు.

మోమిన్‌పేట మండల కేంద్రంలో...

మండల కేంద్రంలో బుధవారం సావిత్రీబాయి జయంతిని మోమిన్‌పేట గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రీబాయి సేవలను మోమిన్‌పేట గ్రామ సర్పంచ్ చంద్రయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వెంకట్, నాయకులు మహిపాల్, రాజు, మచ్చేందర్, లక్ష్మణ్, రవి, యాదగిరి, మోహన్, జయభీమ్ మండల అధ్యక్షుడు నర్సింహులు పాల్గొన్నారు.



కోట్‌పల్లి కేజీబీవీలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహిస్తున్న తహసీల్దార్ బుచ్చయ్య

కోట్‌పల్లి, బంట్వారంలో...

కోట్‌పల్లి(బంట్వారం) : సావిత్రీబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని కోట్‌పల్లి తహసీల్దార్ బుచ్చయ్య అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా కోట్‌పల్లి, బంట్వారం మండలాల్లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయుని, రచయిత్రి అని ఆమె నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య అని అన్నారు. కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ పల్లవి, ఉపాధ్యాయులు పోచయ్య, నర్సింహులు, ఆంజనేయులు, సేర్వోస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అర్జున విజయ్‌కుమార్,



మోమిన్‌పేటలో...

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీశైలం, ప్రజాప్రతినిధులు పాండు, కృష్ణ, సురేష్, మహేష్, చైల్డ్‌లైన్ ప్రతినిధి శ్రీనివాస్, టీఎస్ యూటీఎఫ్ టీఎస్ యూటీఎఫ్ నాయకులు చంద్రప్ప, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బంట్వారంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సుదర్శన్, బందయ్య, కుమార్, సుజాత, రాజశేఖర్, తొర్మామిడిలో రాజు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో...

నవాబుపేట : మహిళలు చదువుకోవద్దు అనే సాంఘిక దురాచారం ఉన్న సమయంలో వారు కూడ చదువుకోవాలని పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్వర్‌స్వామి అన్నారు. బుధవారం నవాబుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి

పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి



చక్రంపల్లిలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్న నాయకులు

మోమిన్‌పేట : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామాల్లో కార్యకర్తలు కృషిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని చక్రంపల్లి, చీమల్‌దరి, బాల్‌రెడ్డిగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను పార్టీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రజాదరణ ఉందని రానున్న ఎన్నికల్లో పార్టీకి ఓటు రూపం తీసుకొచ్చే బాధ్యత కార్యకర్తల మీద ఆధారపడి ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం బాల్‌రెడ్డిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి, బీసీ కమిటీ అధ్యక్షుడిగా రాములు, ఎస్సీ కమిటీ అధ్యక్షుడిగా బందయ్య, బూత్ కమిటీ అధ్యక్షుడిగా దివాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడిగా మల్లారెడ్డి, చీమల్‌దరి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చెన్నారెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడిగా నర్సింహులు, బీసీ కమిటీ అధ్యక్షుడిగా శివరాములు, ఎస్సీ కమిటీ అధ్యక్షుడిగా సత్తయ్య, చక్రంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బాల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్, నాయకులు మహేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తక్కువ నీటితో పంటలు సాగుచేయాలి

శాస్త్రవేత్త డాక్టర్ శివశంకర్

ధారూరు : రైతులు తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసుకోవాలని రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శివశంకర్ తెలిపారు. మండల పరిధిలోని మైలారం గ్రామంలో బుధవారం ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, ఆత్మ పథకం కింద రైతులకు ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలను సంరక్షించుకోవటానికి రైతులు అవలంబించవలసిన పద్ధతులను వివరించారు. బిందు సేద్యం, తుంపర సేద్యం ద్వారా పంటలకు తక్కువ నీటిని అందించి నీటి వృధాను అరికట్టవచ్చని అన్నారు. రైతులు ఈ పద్ధతిని పొలాల్లో వినియోగించుకుని తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేయవచ్చని ఆయన చెప్పారు.



రైతు శిక్షణలో మట్లాడుతున్న శాస్త్రవేత్త శివశంకర్

మెట్ట వ్యవసాయంలో నీరు చాలా కీలకమని తక్కువ పంట కాలం గల పంట విత్తన రకాలను రైతులు ఎంపిక చేసుకుని విత్తుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారులు రవినాథ్, లావణ్య, మండల ఏఈవోలు సంజూరాథోడ్, హరిప్రసాద్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

తహసీల్దార్ బుచ్చయ్య



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ బుచ్చయ్య

కోట్‌పల్లి : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కోట్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను స్థానిక తహసీల్దార్ బుచ్చయ్య కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర ఉపాధ్యాయులదేనన్నారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మల్లికార్జున్, భాగ్యలక్ష్మి, గోపాల్, కుమార్, కేజీబీవీ పాఠశాల్ ఎస్‌వో పల్లవి, చైల్డ్‌లైన్ ప్రతినిధి శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

బంట్వారం : మండల పరిషత్ కార్యాలయం ఎదుట పీఆర్‌టీయూ 2018 నూతన క్యాలెండర్‌ను ఎంపీపీ సుజాత బస్వరాజ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని విధి నిర్వహణలో ఖచ్చితంగా ఉంటూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రవిందర్‌రెడ్డి, రాజరత్నం, సభ్యులు రవికుమార్‌నాయక్, ప్రసాద్, బంగారుబాబు, తుకారాం, యాదయ్య, మోహన్‌లు పాల్గొన్నారు.



4 వేల జనాభా గల

గ్రామానికి గ్రంథాలయం: కొండల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

మర్పల్లి: 4 వేల జనాభా ఉన్న గ్రామాల్లో నూతన గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తానని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కొండల్‌రెడ్డి అన్నారు. బుధవారం మర్పల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. భవన పరిస్థితి, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు, సమస్యల గురించి అక్కడున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, వర్షకాలంలో భవనం కురిసి ముఖ్యమైన పుస్తకాలు తడిసిపోతున్నాయని, నూతన భవనం మంజూరు చేయాలని స్థానికులు ఆయనను కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జిల్లాలో ఏ ఏ గ్రామాల్లో 4 వేల జనాభా ఉంటే ఆ గ్రామానికి ఒక గ్రంథాలయాన్ని తప్పకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముందుగా మర్పల్లిలో పెద్ద గ్రామాలైన పట్లూర్, సిరిపురం, కల్కోడ తదితర గ్రామాల్లో నూతన గ్రంథాలయాలను ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. పట్లూర్ గ్రామంలో గ్రామస్థులు అంబేడ్కర్ భవన్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో పట్లూర్‌లో వారం రోజుల్లో పుస్తకాలు ఏర్పాటు చేసి గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ప్రతి నెల ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసుకుని ఆ మండలంలో ఉన్న గ్రంథాలయాలను పరిశీలించి వాటి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. నవాబుపేట మండలంలో గ్రంథాలయ భవనం నిధులు లేక నిర్మాణ పనులు ఆగిపోయాయని జిల్లా పరిషత్ ద్వారా రూ.10 లక్షలు, ఎమ్మెల్సీ నిధుల రూ.10 లక్షలు కేటాయించి భవనం నిర్మాణం పనులు మళ్లీ ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. మర్పల్లి గ్రంథాలయ భవనాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవనం మంజూరయ్యేలా చూస్తానని ఆ నిధులు ఆలస్యమైతే ముందుగా భవనాన్ని మరమ్మతులు చేయిస్తానని ఆయన అన్నారు. జిల్లా గ్రంథాలయంలో తన సొంత ట్రస్టు ద్వారా గ్రూప్ 2, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న విద్యార్థులు వారి పేర్లను నమోదు చేసుకుంటే సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మర్పల్లికి మంజూరైన ఐటీఐ కళాశాల భవనం లేనందున వికారాబాద్‌లో నిర్వహిస్తున్నారని, పాత ఎంపీడీవో కార్యాలయానికి రూ.5 లక్షలు మంజూరు చేసి ఆ భవనాన్ని ముందుగా మరమ్మతులు చేయించి వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐటీఐ కళాశాల మర్పల్లిలో కొనసాగేలా చర్యలు తీసుకొని ఇక్కడి విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత విద్య అందిస్తామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవనానికి మరమ్మతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలలో ఉన్న పలు సమస్యలపై విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ రామేశ్వర్, వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్, నాయకులు సురేష్, యాదవరెడ్డి, అశోక్, పాండురంగారెడ్డి, ధరమ్ సింగ్, అనంతరెడ్డి, గౌస్, మజీయొద్దీన్, మారుతి ఉన్నారు.

పింఛన్ కోసం అవ్వ అవస్థలు



మెట్లెక్కుతున్న వృద్ధురాలు

వికారాబాద్ అర్బన్: మానవత్వం మరిచారు అధికారులు. పింఛన్ కోసం గత కొన్ని నెలలుగా మునిసిపల్ కార్యాలయం చుట్టు ఓ వృద్ధురాలు చెప్పులు అరిగేలాగా తిరుగుతున్నా తమకేమి పట్టనట్లు వ్యవహరించడమే కాకుండా ఆ వృద్ధురాలిని ఆ అధికారి వద్దకు వెళ్లు, ఈ అధికారి వద్దకు వెళ్లు అంటూ తిప్పుతూ ముప్పు తిప్పలు పెడుతున్నారు. బుధవారం వికారాబాద్ మునిసిపల్‌కు వచ్చిన ఎన్నెపల్లికి చెందిన ఈడిగి వెంకటమ్మ మునిసిపల్ మెట్లు ఎక్కుతూ అవస్థలు పడడం కన్పించింది. ఏమైందని ఆంధ్రజ్యోతి ఆరా తీయగా గతంలో నాకు నెలకు రూ.200 పింఛన్ వచ్చేది. ఇప్పుడు రావడం లేదు. నాకు ఇద్దరు కొడుకులు కాగా ఒకడు చనిపోయాడు. ఇంకొక్కడు పట్నం పోయి బతుకుతున్నాడు. ఇక్కడ నేను ఒక్కదాన్నే. పని చేసుకునే స్థితిలో లేను. పింఛన్ వస్తే కొంత ఆసరా అవుతుందని నిత్యం కార్యాలయం చుట్టు తిరుగుతున్నా. స్థానిక కౌన్సిలర్ దగ్గరకు వెళ్తే ఆయన ఉండడం లేదు. దీంతో అధికారుల వద్దకు వస్తే వారు అక్కడ ఇక్కడ అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు తప్ప నాకు పింఛన్ ఇవ్వడం లేదు అంటూ వెంకటమ్మ కన్నీరు పెట్టుకుంది. నాకు పింఛన్ ఇవ్వడానికి అన్ని అర్హతలు ఉన్నాయి. 60 ఏళ్ల వయస్సు పై బడడంతో పాటు నా భర్త చనిపోయాడు. ఎవరైనా అధికారులు స్పందించి పింఛన్ వచ్చేలా చూస్తే పదివేలా దండాలు అంటూ వెంకటమ్మ పేర్కొంది.

పక్కాగా 'పది' బాధ్యత

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఉత్తీర్ణతా శాతాన్ని పెంపొందించేందుకు విద్యా శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా జిల్లా విద్యాశాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యాచరణ ప్రణాళికను ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు అనుసరించేలా చర్యలు చేపట్టారు. గత ఏడాది పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో ఈ విద్యా సంవత్సరం ముందు నుంచే ప్రణాళికాబద్ధంగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. అక్టోబర్ నెలలో ప్రారంభమైన ఈ ప్రత్యేక తరగతులు క్రమబద్ధంగా కొనసాగేలా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.45 నుంచి 5.30 గంటల వరకు పాఠశాలల్లో ప్రత్యేక పునశ్చరణ తరగతులు కొనసాగుతున్నాయి. పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత లేకుండా విద్యా వాలంటీర్లను నియమించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఉత్తీర్ణతా శాతాన్ని ఈ ఏడాది పెంచే విషయమై ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన కార్యాచరణ గురించి ఆమె ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. జిల్లాలో మొత్తం 282 ఉన్నత పాఠశాలలు ఉండగా, ఈ పాఠశాలల నుంచి రాబోయే పదవ తరగతి పరీక్షలకు 14671 మంది విద్యార్థులు హాజరు కాబోతున్నారు. 204 ప్రభుత్వ, జడ్పీ, కేజీబీవీ, ఆదర్శ, గురుకుల ఉన్నత పాఠశాలల నుంచి 10062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. జిల్లాలో ఉన్న 9 ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల నుంచి 375 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, 69 ప్రైవేట్ ఉన్నత పాఠశాలల నుంచి 2570 మంది విద్యార్థులు ఈసారి పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్నారు. కాగా, ఒకసారి ఫెయిలైన అభ్యర్థులు అన్ని యాజమాన్య పరిధిలో కలిపి మొత్తం 1664 మంది పరీక్షలు రాయబోతున్నారు. గడిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కంటే ప్రైవేట్ పాఠశాలల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉండగా, బాలుర కంటే బాలికలే పైచేయి సాధించారు. ఈసారి పదవ తరగతి పరీక్షల్లో జిల్లా ప్రతిష్ఠ నిలబెట్టే విధంగా ఫలితాలు సాధిస్తామని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొంటున్నారు.

- ప్రణాళికబద్ధంగా కార్యాచరణ
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక పునశ్చరణ తరగతులు
- ఒక్కో ఉపాధ్యాయుడికి పది మంది విద్యార్థుల బాధ్యత

వంద రోజుల ప్రణాళిక

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల ప్రణాళిక రూపొందించారు. ఈసారి పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో దీనికి రూపకల్పన చేశారు. వంద రోజుల పాటు విద్యార్థులతో క్రమం తప్పకుండా చదివిస్తే ఊహించని విధంగా బెస్టైన ఫలితాలు రాబట్టవచ్చనే ఉద్దేశ్యంతో ఈ ప్రణాళిక రూపొందించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పునశ్చరణ తరగతులు కొనసాగుతున్నాయి. చాలా వరకు ఉన్నత పాఠశాలల్లో రెండు పూటలా ఈ తరగతులు కొనసాగుతున్నాయి. చదువులో వెనకబడిన విద్యార్థులను ఒక్కో ఉపాధ్యాయుడు పది మంది వంతున దత్తత తీసుకుని వారి చదువులను పర్యవేక్షించే బాధ్యత అప్పగించారు. పదవ తరగతి విద్యార్థుల చదువులతో పాటు తాము దత్తత తీసుకున్న విద్యార్థుల రోజువారీ చదువులను కూడా ఉపాధ్యాయులు పర్యవేక్షించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది. ఇదిలా ఉంటే, పదవ తరగతి సిలబస్‌ను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ లక్ష్యం నిర్దేశించుకుంది.

నిజాయితీ ఫలితాలపైనే దృష్టి

ఎక్కువ ఉత్తీర్ణతా శాతం సాధించేందుకు అక్రమ మార్గాలు అన్వేషించవద్దని, ఉత్తీర్ణత తక్కువ వచ్చినా నిజాయితీ ఫలితాలే కావాలని అప్పటి జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించారు. ఫలితంగా వికారాబాద్ జిల్లా గత ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 77.96 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 27వ స్థానంలో నిలిచింది. వికారాబాద్ జిల్లాలో మొత్తం 12,838 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 10,009 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 6570 మంది బాలురకు 5004 మంది బాలురు ఉత్తీర్ణులు కాగా, 6268 మంది బాలికలకు 5005 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో బాలుర ఉత్తీర్ణత 76.16 శాతం ఉండగా, బాలికల ఉత్తీర్ణతా శాతం 79.85 నమోదైంది. అయితే గత ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో సాధించిన ఉత్తీర్ణత శాతాన్ని ఈసారి మెరుగు పరుచుకునేందుకు ముందుగానే కార్యాచరణ ప్రారంభించారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'కు ఎంపికయ్యేనా?

వికారాబాద్ అర్బన్: రాష్ట్రంలో 41 మునిసిపాలిటీలను 'స్వచ్ఛ సర్వేక్షణ్' పథకంలో ఎంపిక చేసేందుకు గ్రేడింగ్‌లను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో లక్ష జనాభాకు పైగా ఉన్న మునిసిపాలిటీలకే పరిమితమైన ఈ పథకాన్ని ప్రస్తుతం అన్ని మునిసిపాలిటీలకు వర్తింపచేసేలా కార్యక్రమం రూపకల్పన చేసింది. స్వచ్ఛ సర్వేక్షణ్ పథకానికి జిల్లాలో తాండూరు, వికారాబాద్ మునిసిపాలిటీలను ఎంపికయ్యేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుకుని వివిధ కార్యక్రమాలు చేపట్టారు. స్వచ్ఛత ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించనుండడంతో ఈ పథకానికి ఎంపికయ్యేందుకు ఆయా మునిసిపాలిటీలకు ఎంత మేరకు అర్హత ఉందనేది పరిశీలించేందుకు గురువారం వికారాబాద్ మునిసిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి రానున్నారు. మునిసిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఆ అధికారి పర్యటించి స్వచ్ఛత పనులను పరిశీలించనున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనల మేరకు ఆశించిన స్థాయిలో స్వచ్ఛత ఉంటే చేపట్టిన పనుల ఆధారంగా మునిసిపాలిటీలకు మార్కులను కేటాయించనున్నారు.

మార్కులు ఎలా వేస్తారంటే..

ఒక్కో మునిసిపాలిటీకి 4 వేల మార్కులు కేటాయించారు. అందులో పారిశుద్ధ్యానికి 1400 మార్కులు, పౌర సేవలకు 1400, రికార్డుల నిర్వహణకు 1200 మార్కులను కేటాయించారు. ఈ మార్కుల ఆధారంగానే కేంద్రం నుంచి నిధులు విడుదల కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం పంపించిన అధికారుల బృందం మునిసిపాలిటీల్లో పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడనుంది. నిర్దేశించిన వివిధ అంశాలపై సర్వే చేసి, ఆ నివేదికల ఆధారంగానే మార్కులను కేటాయించనున్నారు. ఈ పథకం అమలుకు అవసరమైన మార్కులు వస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం కింద ఆయా మునిసిపాలిటీలను ఎంపిక చేయనున్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ పథకానికి ఎంపికైన మునిసిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించనుంది.

నిర్వహణపై ప్రత్యేక దృష్టి

వికారాబాద్ మునిసిపాలిటీలో సుమారు 12 వేల నివాసాలు ఉండగా, 70 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ప్రస్తుతం మునిసిపాలిటీ పరిధిలో చెత్త సేకరించే విధానం సరిగ్గా లేదు. సరిపడా సిబ్బంది లేకపోవడం, సేకరించిన చెత్తను సకాలంలో డంపింగ్ యార్డుకు తరలించ లేకపోవడం మునిసిపాలిటీ భారంగా మారింది. ఇటీవలే ఇంటింటికి తడిచెత్త, పొడి చెత్తలను వేరుగా వేసి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. ప్రస్తుతం వికారాబాద్ మునిసిపాలిటీలో 10 ఆటోలు, మూడు ట్రాక్టర్లతో చెత్తను తరలిస్తున్నారు. గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ చొరవతో వికారాబాద్ మునిసిపాలిటీకి తన స్వంత నిధులతో రెండు ట్రాక్టర్లు, మూడు ఆటోలను అందజేశారు. ప్రస్తుతం రెండు ఆటోలు కంపెనీ వద్దే వివిధ కారణాలతో ఉండిపోయాయి. అవి రెండు, మూడు రోజుల్లో వచ్చే అవకాశం ఉంది.

కేంద్ర బృందం ఒకే అంటేనే..

వికారాబాద్ మునిసిపాలిటీలో పర్యటించనున్న కేంద్ర బృందం అధికారి స్థానికులతో మాట్లాడనున్నారు. వార్డుల్లో పర్యటించి మునిసిపాలిటీ అందిస్తున్న సేవలు, స్వచ్ఛతపై అడిగి తెలుసుకుని మార్కులు కేటాయించనున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం గురించి ఎంత మందికి తెలుసు అనే అంశంపై మునిసిపల్ పరిధిలోని వెయ్యి మంది జనాభా గానీ, లేదా జనాభాలోని ఒక శాతం మందిని గాని అడిగి తెలుసుకుంటారు. అందరికి ఈ పథకం తెలుసని సమాధానం వస్తే 175 మార్కులు వేస్తారు. మునిసిపల్ బడ్జీ యాప్‌ను 10 శాతం ప్రజలు వినియోగిస్తే 150 మార్కులు, బడ్జీ యాప్ ద్వారా సమస్యలను వెంటనే పరిష్కరిస్తే 150, గత ఏడాది కంటే ఈ ఏడాది మునిసిపాలిటీ చాలా మెరుగ్గా ఉందంటే 175, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తుంటే 150, మునిసిపల్ కార్మికులు ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తుంటే 175, పబ్లిక్ టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచి సేవలను సక్రమంగా అందిస్తున్నారంటే 150, బహిరంగ మల విసర్జన లేదంటే 150 మార్కులు కేటాయిస్తారు. పూర్తిగా స్వచ్ఛతను దృష్టిలో పెట్టుకుని ప్రజల నుంచే వారికి కావాల్సిన సమాధానాలను రాబట్టుకుని మార్కులు కేటాయించనున్నారు.



వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్ సత్యనారాయణ, కమిషనర్

ఎంపికవుతామనే నమ్మకం ఉంది



స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపిక కావాలంటే మునిసిపాలిటీ అధికారులు, ప్రజలు సహకారం తప్పనిసరిగా అవసరం. అందుకే ప్రతి వార్డుకు ఒక అధికారిని ఇన్‌చార్జిగా నియమించి గత నెల రోజులుగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వార్డులో చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో వంద శాతం మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది. ప్రస్తుతం కార్యాలయంలో డాక్యుమెంటేషన్ పనులు చేస్తున్నారు. వార్డుల్లో మహిళా సంఘాలు, వార్డు కౌన్సిలర్లతో మాట్లాడి స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవంతం చేయాలని సూచించాం. ప్రతి వార్డుల్లో బ్యానర్లు, స్టిక్కర్లు అతికించి ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకున్నాం. వికారాబాద్ మునిసిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపికవుతుందని ఆశిస్తున్నాం.

-సత్యనారాయణరెడ్డి,
వికారాబాద్ మునిసిపల్ కమిషనర్

నత్తకు నడక నేర్పేలా...


పెద్దషాపూర్ వద్ద ప్రారంభ దశ లో ఉన్న ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకు

» మిషన్ భగీరథ పనులు వేసవి నాటికి పూర్తయ్యేనా ? » ఔటర్ వెలుపల 51 గ్రామాల్లో 30 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల నిర్మాణం

» రూ. 19.7 కోట్లు మంజూరు » ఇప్పటికి ఒక్క ట్యాంకు కూడా పూర్తికాని వైనం » మరో నాలుగు నెలలు ఆగాల్సిందేనన్న అధికారులు

శంషాబాద్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతా వాసులకు ఇంటింటికి నల్లా నీరు అందించాలనే సదుద్దేశంలో ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ పనులు ఈ ఏడాది వేసవి కాలం నాటికి పూర్తయ్యేనా ? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. శంషాబాద్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు గాను 11 ఔటర్ ఇన్ విలేజ్ కింద హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ అండ్ సీవరేజ్ బోర్డ్ అధికారులకు, ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల ఉన్న 51 గ్రామాలను ఇంట్రా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు అప్పగించారు.శంషాబాద్ మండలంలోని ఔటర్ వెలుపల 51 గ్రామాల పరిధిలోని మొత్తం 30 ఓహెచ్ఆర్ఎస్(ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంకుల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 19.7 కోట్లు మంజురు చేసింది. మూప్పై ఓహెచ్ఆర్ఎస్‌లో 27 ట్యాంకుల నిర్మాణానికి మాత్రమే పనులు ప్రారంభమయ్యాయి. ఇంక మూడు ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభించలేదు. మిషన్ భగీరథ పనులు నత్తనడకన సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యం కారణంగానే పనులు ఆలస్యం అవుతున్నాయనే ఆరోపణలొస్తున్నాయి.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సైతం మిషన్ భగీరథ పనులు 2017 డిసెంబర్ నాటికి పూర్తిచేస్తామని అనేక సందర్భాల్లో చెప్పారు. ఇప్పటివరకు కనీసం యాభై శాతం కూడా పూర్తికాలేదు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం 2018 జూన్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. మేన్ గ్రిడ్ పనులు ఇప్పటికి 80 శాతం పూర్తయిందని మరో రెండు నెలల్లో ట్యాంకులకు నీరు అందిస్తారని చెప్పారు. తర్వాత ఇంట్రా అధికారులు చూసుకుంటారని చెప్పారు. ఇంట్రా అధికారులు మాత్రం వేసవి కాలం వరకు అన్నిగ్రామాల్లో కనక్షన్ ఇస్తామని చెప్పారు. మరో 20 శాతం పనులు ఎప్పుడు పూర్తవుతాయోనని ప్రజలు ఎదురుస్తున్నారు. ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ వరకు నీళ్లు అందిస్తామని చెప్పారు. కొత్త ఏడాది ప్రారంభమైనా పనులు పూర్తి కాలేదు.

నిర్మాణంలో ఉన్న ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు

శంషాబాద్ మండలంలోని ఔటర్ వెలుపల ఉన్న గ్రామాల్లో శంకరపురం 30 వేల లీటర్లు ట్యాంకు, ఘన్సీమియాగూడలో 40వేల లీటర్ల, పాల్మాకులలో 1 లక్ష 20 వేల లీటర్లు, ఫిల్లోనిగూడలో 30 వేల లీటర్లు, జూకల్ 30 వేల లీటర్లు, ఎర్రకుంట తండాలో 20 వేల లీటర్లు, కవ్వగూడలో 1 లక్ష 20 వేల లీటర్లు, పెద్ద షాపూర్ 1 లక్ష 20 వేల లీటర్లు, అలీకోల్ తండా 10 వేల లీటర్లు, కిషన్‌గూడలో 20 వేల లీటర్లు, ఊట్‌పల్లిలో 40 వేల లీటర్లు, నర్కూడలో 2 లక్షల లీటర్లు, చౌదరిగూడలో 30 వేల లీటర్లు, కోత్వాల్‌గూడలో 1 లక్ష 50 వేల లీటర్లు, ఎయిర్‌పోర్టు కాలనీలో 90 వేల లీటర్లు, రాళ్లగూడలో 90 వేల లీటర్లు, మల్కారంలో 40 వేల లీటర్లు, నానాజీపూర్‌లో 40 వేల లీటర్లు, సుల్తాన్‌పల్లిలో 30 వేల లీటర్లు, కేబీదొడ్డిలో 30 వేల లీటర్లు రామాంజాపూర్‌తండాలో 50 వేల లీటర్లు, కవేలిగూడలో 30 వేల లీటర్లు, పెద్దగోల్కొండలో 60 వేల లీటర్లు సామర్థ్యం గల ఓహెచ్ఆర్ఎస్ వాటర్ ట్యాంకులను నిర్మాణంలో ఉన్నాయి.

నాలుగు మాసాల క్రితం పనులను ప్రారంభించిన 10 వేల లీటర్ల సామర్థ్యంగల ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకు పూర్తి కాలేదని ఇక 30 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు ఏప్పుడు పూర్తవుతాయోనని ప్రజలు అందోళన చెందుతున్నారు. కనీసం ఈ ఏడాది వేసవి కాలం నాటికి సగం ట్యాంకుల పూర్తయినా కొంత ఉపశమనం ఉంటుందని మండల వాసులు అంటున్నారు.

పైపులైన్లు పూర్తయిన గ్రామాలు ఇవే...

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నాలుగు నెలల క్రితం నుంచి పైపులైన్లు ప్రారంభించగా మదనపల్లి తండా, ఇనాంషేరి, మేకల బండ తండా, ఇంద్రానగర్ దొడ్డి, కవేలిగూడ, రాయన్నగూడలో పూర్తయ్యాయి. ఇంక మిగిలిగన గ్రామాల్లో మరో 2 నెలల్లో పూర్తవుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు.

మార్చిలోపు పూర్తిచేస్తాం



శంషాబాద్ మండలంలో ఇప్పటి వరకు ఎనభై శాతం పనులు పూర్తి చేశాం. మిగిలిన పనులు మార్చిలోపు పూర్తిచేస్తాం, శ్రీశైలం నుంచి ఆమన్‌గల్లు, కరికల్‌పాడ్ నీటి శుద్ధి కర్మాగారానికి వాటర్ వచ్చింది. మరో నెలలో ముచ్చర్ల నీటి శుద్ధి కర్మాగారానికి వస్తుందనీ, తర్వాత శంషాబాద్ మండంలోని ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులకు నీటిని అందిస్తాం. అనంతరం గ్రామాల్లో అర్‌డబ్ల్యూఎస్ అధికారులు చూస్తారు. మేం మాత్రం మార్చిలోపు పూర్తి చేస్తాం.

- డిప్యూటీ ఇంజనీర్ విజయ్

మాట తప్పిన ప్రభుత్వం



రాష్ట్రప్రభుత్వం 2017 డిసెంబర్ వరకు ఇంటింటికి తాగునీరు అంది స్తామనిచెప్పి ఇప్పటివరకు పనులు పూర్తి చేయలేదు. ప్రభుత్వం మాట తప్పింది. రాళ్లగూడలో ఇప్పటివరకు పైపులైన్లు పూర్తికాలేదు. తాగునీటి కోసం జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 2019 ఎన్నికలవరకు మిషన్‌భగీరథ పనులు కొనసాగుతాయి. ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం కారణంగానే మిషన్ భగీరథ పనులు ఆలస్యం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పనులు పూర్తి చేసి వెంటనే ఇంటింటికి తాగునీరు అందించాలని కోరుతున్నాం.

- రాళ్లగూడ వాసి గోపాల్‌యాదవ్

వేసవి నాటికి పూర్తి చేయాలి



ఇంటింటికి నల్లా నీరు వేసవి కాలం నాటికి పూర్తి చేస్తే బాగుంటుంది. లేకుంటే ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటోంది. కొన్ని రోజుల నుంచి మిషన్ భగీరథ పనులు జరుగుతున్నా ఇప్పటి వరకు గ్రామాల్లో పనులు పూర్తి కాలేదు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పనులు వేగవంతం చేయాలని కోరుతున్నాం.

-నీరటి మురళిముదిరాజ్

పనులు చివరి దశకు చేరుకున్నాయి

మిషన్ భగీరథ పనులు చివరదశకు చేరుకున్నాయి. 30 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల పనులు ప్రాంభమయ్యాయి. కొన్ని ట్యాంకుల నిర్మాణం చివరి దశకు చేరుకున్నాయి. మరి కొన్ని ట్యాంకులు యాభై శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. జూన్ నాటికి ఇంట్రా పనులు పూర్తి చేస్తామన్నారు. కొన్ని అనివార్య కారణల వల్ల పనులు ఆలస్యమయ్యాయి. కొన్ని గ్రామాలల్లో పైపులైన్లు పూర్తవ్వ గా మరికొన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. ఏది ఏమైనా త్వరలోనే పనులు పూర్తి చేసి ఇంటింటికి తాగునీరు అందిస్తాం.

- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణ

ఈసారీ..

రాయితీ విత్తనాలు లేనట్టే ?
సబ్సిడీ విత్తనాలకు మంగళం
అదును దాటుతున్నా..
నిధులు విడుదల చేయని ప్రభుత్వం
విత్తనాల కోసం రైతన్నల ఎదురు చూపులు
అందుబాటులో లేని ఉద్యానవన శాఖ అధికారులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

రబీ సీజన్ దాటుతోంది. అయినా నేటి వరకు సబ్సిడీపై కూరగాయ విత్తనాల జాడేలేదు. ఉద్యానవన శాఖ అధికారులు సబ్సీడీపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. ప్రతీ ఏట సీజన్ దాటిపోయాక సబ్సిడీ విత్తనాలు అందుతున్నాయి. దీంతో రైతులు ప్రైవేట్ డీలర్లను ఆశ్రయిస్తున్నారు. రైతులు నకిలీబారిన పడుతున్నారు. కూరగాయ రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెబుతున్న రాష్ట్ర సర్కార్ సకాలంలో సబ్సిడీ విత్తనాలు అందించడంలో విఫలమవుతోంది.

కూరగాయ సబ్సిడీ విత్తనాలకు ఈసారి కూడా సర్కార్ మంగళం పాడింది. రబీసీజన్ ప్రారంభమై సుమారు మూడు నెలలు అవుతున్నా.. నేటివరకు సబ్సిడీపై కూరగాయ విత్తనాలు అందించలేదు. సబ్సిడీ విత్తనాల సరఫరాపై సంబంధిత శాఖ అధికారులకు స్పష్టత లేకపోవటంతో రైతులు ఆందోళన చెందుతోన్నారు. ఈసారి కూరగాయ విత్తనాలు సబ్సిడీపై అందజేస్తారా? లేదా అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. కూరగాయ పంటలు సాగు చేసే రైతులకు ఇక మొండిచేయి మిగిలింది. వరుసగా మూడేళ్ల నుంచి ఇదే పరిస్థితి నెలకొంటుంది. విత్తనాలపై రాయితీని ప్రకటించడం లేదు. దీంతో కూరగాయ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతకు అండగా నిలుస్తామని ప్రచారం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద ఎరువులు, వ్యవసాయ పరికరాలు, యంత్రాలపై రాయితీలు ప్రకటిస్తూనే విత్తనాలపై రాయితీ కోత విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది.

ప్రత్యేకంగా కూరగాయల సాగుచేసే రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈసారి అక్టోబర్ మాసంలో రబీకి సరిపడా వర్షం కురిసింది. దుక్కులు దున్నీ సర్వం సిద్ధం చేసుకున్న రైతులు సబ్సిడీ విత్తనాల కోసం ఎదురు చూశారు. సబ్సిడీ విత్తనాలు ఇస్తారో ఇవ్వరో తెలియక పోవడంతో రైతులు ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించారు. అదును దాటిపోతున్నా నేటికి రాయితీ విత్తనాలు అందివ్వలేదు.

అందుబాటులో లేని అధికారులు..

జిల్లాలో ఉద్యానశాఖ కార్యాలయాలు ఎప్పుడు చూసినా మూసే ఉంటున్నాయి. ఒకవేళ తెరిచినా అందులో ఎవరూ ఉండటం లేదు. ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. జిల్లాలో అత్యధికంగా చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్, శంకర్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, తదితర మండలాల్లో అత్యధికంగా కూరగాయల పంటలను పండిస్తున్నారు. కానీ.. కూరగాయ రైతులకు ప్రోత్సాహం కరువైంది. గత ఏడాది రబీ సీజన్‌లో ఆలస్యంగా రాయితీ విత్తనాలు అందించడంతో రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద విత్తనాలను కొనుగోలు చేసి నకిలీ బారిన పడి తీవ్రంగా నష్టపోయారు. గత ఏడాది 12,075 హెక్టార్ల విస్తీర్ణంలో కూరగాయ పంటలను సాగు చేశారు. అందులో క్యారెట్, పచ్చిమిర్చి, క్యాప్సికమ్, వంకాయలు, టమాట, బెండకాయ, క్యాలిఫ్లవర్, బీరకాయ, చిక్కుడు, గోకరకాయ పంటలను అత్యధికంగా పండించారు.

ఈసారి రబిలో 12 వేల హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అందులో టమాట 5 వేల హెక్టార్లు, క్యారెట్ 2 వేల హెక్టార్లు, బీట్‌రూట్ వేయి హెక్టార్లు, వంకాయ, బెండకాయ, చిక్కుడు 500 హెక్టార్ల చొప్పున సాగుచేశారు. అలాగే ఇతర కూర గాయ పంటలు 2500 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేయడం జరిగింది.

సీజన్ దాటాక ఇస్తున్నారు..



ప్రతి ఏటా రాయితీపై కూరగాయ విత్తనాలు సీజన్ అయిపోయాక ఇస్తున్నారు. కూరగాయ విత్తనాలపై సబ్సిడీ ఉంటే కొంత ఆర్థిక భారం తగ్గుతుంది. కానీ.. అప్పులు చేసి విత్తనాలు కొనే పరిస్థితి ఏర్పడింది.

- రైతు రాములు

సబ్సిడీ విత్తనాల జాడలేదు



రబీ సీజన్ ప్రారంభమై మూడు నెలలు అవుతున్నా నేటికీ సబ్సిడీపై కూరగాయ విత్తనాల జాడ కనిపించటం లేదు. గత ఖరీఫ్‌లో రాయితీ విత్తనాల కోసం చూశాం. కానీ.. ఇవ్వలేదు. ఈసారి కూడా అదే పరిస్థితి నెలకొంది.

- రైతు యాదయ్య

సబ్సిడీ ఇచ్చినా ప్రయోజనం ఉండదు



కాలం ముగిశాక సబ్సిడీపై విత్తనాలు అందజేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదు. గత ఏడాది కూడా ఆలస్యంగా సబ్సిడీపై విత్తనాలను అందజేశారు. ప్రైవేట్ డీలర్ల వద్ద కూరగాయ విత్తనాలను కొనుగోలు చేయాల్సి వచ్చింది.

- రైతు గోపాల్‌రెడ్డి

సీజన్ ప్రారంభంలోనే విత్తనాలు ఇవ్వాలి



ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే సబ్సిడీపై కూరగాయ విత్తనాలను అందజేయాలి. కూరగాయ రైతులను ప్రోత్సహిస్తున్నామని చెబుతున్నా.. సకాలంలో సబ్సిడీ విత్తనాలు అందటం లేదు. సకాలంలో విత్తనాలు అందిస్తే బాగుంటుంది.

- రైతు బుచ్చయ్య


జ్యోతిప్రజ్వలన చేస్తున్న స్వామిగౌడ్ తదితరులు

ఎన్టీఆర్ వల్లే తెలుగువాడికి గుర్తింపు

శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్

రవీంద్రభారతి : నందమూరి తారకరామారావు వల్లే తెలుగువారికి గుర్తింపు వచ్చిందని శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. భారతీయ కళా సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. బుధవారం తెలుగు వర్సిటీ ఆడిటోరియంలో సృజన సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జాతీయ నృత్యోత్సవం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్వామిగౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, టీటీడీపీ అధ్యక్షుడు రమణ హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. అనంతరం స్వామిగౌడ్ మాట్లాడుతూ కళాసంపదను కాపాడుకుని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్టీఆర్ దొతి కట్టి ఢిల్లీకి వెళ్లి నేనురా తెలుగువాడిని అనే నినాదాన్ని చాటారని తెలిపారు. లక్ష్మణ్ మాట్లాడుతూ తెలుగు భాషను, కళలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సృజన సంస్థ జాతీయ నృత్యోత్సవం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎల్.రమణ మాట్లాడుతూ కళలకు ఆదరణ పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజనాచౌదరి, ఆచార్య జొన్నలగడ్డ అనురాధ, డాక్టర్ మధు వారణాసి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూచిపూడి, పేరిణి, లాస్యం, యక్షగానం తదితర నృత్యాలను ప్రదర్శించారు.

ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు నిషేధం

తాండూరు: పట్టణంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు అమర్చుట నిషేధించడం జరిగిందని, వీటిని ఎవరైనా ఏర్పాటు చేస్తే మున్సిపల్ చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరిగుతుందని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తెలిపారు. పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో భాగంలో పట్టణ ప్రజలు, వ్యాపారులు తమ ఇళ్లల్లో, దూకాణాల్లో ఉన్న తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. వ్యాపారస్తులు, 50 మైక్రాన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లు, క్యారీబ్యాగ్స్ ఉపయోగించరాదని, లేని పక్షంలో జరిమానాలు విధిస్తామని తెలిపారు.

సావిత్రీబాయిపూలేకు నివాళులు

తాండూరు: పట్టణంలోని జ్యోతిరావు పూలే పార్కులోని టీ-మాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి మహిళలు, యువతులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలను తిప్పకొట్టడం కోసం మహిళలు సంఘటితంగా పోరాడాలన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహించాలని టీ-మాస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాజ్‌కుమార్, చంద్రప్ప, యాదగిరి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



తాండూరులో నివాళులర్పిస్తున్న దృశ్యం



యాలాలలో..

చైతన్య కళాశాలలో..

సావిత్రిబాయిబాపూలే 187వ జయంతిని పురస్కరించుకుని తాండూరు పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలు మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ యు.రమేష్‌కుమార్, కౌన్సిలర్ సుమిత్‌గౌడ్, బీజేపీ పట్టణాధ్యక్షుడు బంట్వారం భద్రేశ్వర్, బీసీ సంఘం నాయకులు రాజ్‌కుమార్, షుకూర్, వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో..

యాలాల: మహిళలను జాగృతం చేసింది సావిత్రి బాయి పూలేనేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుగ్గప్ప పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుగ్గప్ప మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర మహిళలకు ఆదర్శమని అన్నారు. కుల వ్యవస్థను ప్రతిఘటించిన మొట్ట మొదటి మహిళ సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ప్రజలను, స్త్రీలను అక్కున చేర్చుకున్న మహిళ సావిత్రి బాయి పూలే అని అన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పలి మల్కయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి హన్మంతు, సీఐటీయూ నాయకురాలు మంజుల, యాదవ సంఘం మండల కార్యదర్శి నర్సింహులు, హన్మమ్మ, సీసీ రాజేశ్వరి, నాయకులు వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింహులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన డాంబర్ మోటార్



నిలిచిపోయిన వాహనం

పెద్దేముల్: మండల కేంద్రంలో బుధవారం డాంబర్ మోటర్ డివైడర్లను ఢీకొట్టింది. మూడు డివైడర్లను ఢీకొన్న తరువాత వాహనం ఆగిపోయింది. రోడ్డుపైన డాంబర్‌ను పరిచే వాహనం ఒకటి తాండూరు వైపు నుంచి వస్తూ పెద్దేముల్ గ్రామంలోని ప్రధాన చౌరస్తావద్ద డివైడర్లను ఢీకొట్టింది. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లను వాహనం ఢీకొట్టిన తరువాత వాహనం ఆగిపోయింది. డాంబర్ మోటార్ ఆగిపోవడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సుమారు అరగంట పాటు గ్రామస్థులు అందరు కలిసి వాహనాన్ని డివైడర్‌పై నుండి పక్కకు తొలగించడంతో అంతరాయం తొలగిపోయింది.

సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటును నిలిపివేయాలని వినతి




వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

యాలాల: మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సెల్‌ఫోన్ టవర్‌ను వెంటనే నిలిపివేయాలని టీడీపీ మండల కార్యదర్శి హన్మంతు, గ్రామస్తులు నర్సింహులు, కాశప్ప, రామప్ప, రమేష్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని చెప్పారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు

తాండూరు రూరల్: తాండూరు నీటి పారుదల శాఖలో ఎంఎం ఆడ్కె హన్మంతు 37ఏళ్లపాటు చేసిన సేవలు మరువలేనివని నీటి పారుదల శాఖ డీఈ నీరజ కొనియాడారు. బుధవారం తాండూరు పీడబ్ల్యూడీ కార్యాలయ ఆవరణలో పదవీ విరమణ పొందిన హన్మంతును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హన్మంతు ఏ పనిచేసినా నీతి నిజాయతీతో ఉంటూ సేవలందించారన్నారు. కార్యక్రమంలో ఏఈలు నికేష్‌కుమార్, ధర్మకుమార్, రైతు సంఘం అధ్యక్షుడు రాంలింగారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాందాస్, మాజీ వైస్ ఎంపీపీ రాజప్ప, ఫైర్ ఆఫీసర్ గంగాధర్, రిటైర్డ్ ఏఈలు లక్ష్మీనారాయణ, ఎంపీటీసీలు రాజ్‌కుమార్, వీరేశం, ఐబీ సిబ్బంది ప్రవీణ్, మోహన్, శ్రవణ్, లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమిత్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు హన్మంతును రిటైర్డ్ కండక్టర్ లక్ష్మన్, పాపిరెడ్డి, భీమయ్య, యాస వెంకట్‌రాంరెడ్డి, పలువురు ఘనంగా సన్మానించారు.



హన్మంతును సన్మానిస్తున్న డీఈ, ఏఈ, సిబ్బంది

గీతా సత్సంగ్ సమితికి స్థలం ఇచ్చేందుకు కృషి

● రవాణా శాఖ మంత్రి మహేందరరెడ్డి

తాండూరు: పట్టణంలో గీతా సత్సంగ్ సమితి కోసం ప్రభుత్వ స్థలం ఇచ్చేందుకు కృషి చేస్తానని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడి టోరియంలో ఆర్యవైశ్య సంఘం సౌజన్యంతో 7రోజులపాటు 138వ విష్ణు సహస్ర నామ అఖండ పారాయణ సప్తహము, 1151 విష్ణు సహస్ర నామ యజ్ఞం జరిగింది. ముగింపు సమావేశానికి మంత్రి మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గీతా సత్సంగ్ సమితి భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం ఇవ్వాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ, మాజీ సర్పంచ్ రాములు కోరుతున్నారని, వారి కోరిక మేరకు రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్థలం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఏడు రోజులపాటు శుద్ధానందగిరిస్వామి, పరమాత్మానందగిరి స్వామి ఇక్కడే ఉండి అఖండ పారాయణ యజ్ఞాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో ఆకారం శివకుమార్, సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

బషీరాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాల వేదిక ప్రారంభం



వేదికను ప్రారంభిస్తున్న ఎంపీపీ

బషీరాబాద్: జడ్పీ ఉన్నత పాఠశాల(బాలికలు)లో ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ, ఎస్ఎంసీ చైర్మన్, వ్యాపారులు, తల్లిదండ్రుల సహకారంతో నూతనంగా నిర్మించిన స్టేజీ(వేదిక)ని బుధవారం ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, సర్పంచ్ జయమ్మ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరేష్‌చౌహాన్, ప్రధానోపాధ్యాయులు ఫైముదాబేగం, ఉపాధ్యాయులు రామనుజమ్మ, ఉమాదేవి, నర్మద, అరుణ, శ్రావణి, భూదేవి, నందన, పద్మ, రాజశ్రీ, పల్లవి పాల్గొన్నారు.

నేడు టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

తాండూరు రూరల్: తాండూరు నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రంపల్లి రాందాస్, మండల రైతు సంఘం అధ్యక్షులు పట్లోళ్ల రాంలింగారెడ్డిల బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాండూరులోని ఎంపీటీ ఫంక్షన్ హల్‌లో ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునితారెడ్డి, ఎమ్మెల్సీలు గంగాధర్ గౌడ్, నరేందర్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జీ నాగేందర్ గౌడ్, వైద్య మౌలిక వసతుల చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న స్వాములు

తాండూరు: పట్టణంలోని మణికంఠ ఆశ్రమంలో బుధవారం అయ్యప్పస్వామి దీక్షపరులు అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులతో శబరికి బయల్దేరారు. గురుస్వాముల నేతృత్వంలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష పరుల కుటుంబ సభ్యుల మధ్య శబరికి బయల్దేరి వెళ్లారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన యువజన నాయకులు



తాండూరు: మండలంలోని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ అశోక్, బీసీ నాయకులు తలారి నర్సింహులుతోపాటు మరికొందరు బుధవారం హైదరాబాద్‌లోని కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



హారతి తీసుకుంటున్న భక్తులు

వైభవంగా పడిపూజ

కడ్తాలకు తరలివచ్చిన అయ్యప్ప భక్తులు

పాల్గొన్న మాజీ హోం మంత్రి సబితారెడ్డి, సుధీర్‌రెడ్డి, మల్లు రవి

కడ్తాల్ : మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి, మహా పడిపూజ కార్యక్రమాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర మాజీ హోం మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్, టీఆర్‌ఎస్‌రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి కడ్తాల మండలంతో పాటు జిల్లా నలుమూలలు, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ప్రముఖ గురుస్వామి కట్టన్ చంద్రమోహన్ నాయర్, శ్రీమాత చండీ ఉపాసకులు రేవల్లి రాజుశర్మల ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిపూజ, ఇరుముడుల కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తుల అయ్యప్ప నామస్మరణతో కడ్తాల మండల కేంద్రం మార్మోగింది. భజన మండలి జంగిరెడ్డి గురుస్వామి అయ్యప్ప గీతాలాపనలు, భజనలు భక్తులను అమితంగా అలరించాయి. నిర్వాహకుడు లక్ష్మీనర్సింహారెడ్డి అతిథులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమాజ శాంతి కోసం ప్రతి ఒక్కరు ధర్మాచరణతో ముందుకు సాగాలని సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. సాయంత్రం అయ్యప్ప మాలదారులు ఇరుముడితో శబరిమల బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు గూడూరు సుమతమ్మ, చిగురింత మల్లారెడ్డి, సర్పంచ్ వేణు గోపాల్, ఎంపీటీసీలు చేగూరి వెంకటేశ్, గురిగళ్ల లక్ష్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేనావత్ బీక్యానాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దశరథ్‌నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, దావ ధనుంజయ్య, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, బడంగ్‌పేట నగర పంచాయితీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పడిపూజలో మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



పూజలో మాజీ ఎంపీ మల్లు రవి

ఆమెకే ఎందుకు?

- కు.ని శస్త్రచికిత్సల్లో ఆడవారికే కడుపు కోతలు
- వేసెక్టమీపై పురుషుల్లో కొరవడిన అవగాహన
- ఇప్పటి వరకు జరగని వేసెక్టమీ చికిత్సలు
- అవగాహన కల్పిస్తున్నా అపోహతో ముందుకురాని వైనం



పురిటి నొప్పులు అనుభవించిన మహిళలే కు.ని'కోత'కు గురి కావడంతో వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. వైద్యరంగంలో అధునాతన చికిత్స అందుబాటులోకి వచ్చినా మగవారు కుటుంబ నియంత్రణకు విముఖత చూపడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో కు.ని శస్త్రచికిత్సల్లో ఆడవారి సంఖ్యలో మగవారు 1 శాతమైనా నమోదు కాకపోవడం వారిలోని అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. జిల్లా వైద్య సిబ్బంది వేసెక్టమీ చికిత్సల కోసం అవగాహన కల్పిస్తున్నా అపోహతో మగవారు ముందుకు రావడం లేదు.

కొడంగల్: దేశం పురోగతి సాధించకపోవడానికి జనాభానే కారణమని అన్ని సర్వేలు నిర్ధారించాయి. పెరుగుతున్న జనాభాను అరికట్టేందుకు మహిళలకు శస్త్రచికిత్సలతో పాటు మగవారికి వేసెక్టమీ చికిత్సలు చేయించుకోవాలని అవగాహన కల్పిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ఇందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం జనాభా నియంత్రణపై దృష్టి సారించాయి. ఒక్కరు లేదా ఇద్దరు చాలంటూ దంపతులను కు.ని శస్త్రచికిత్సలు చేయించుకోవాలని విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ జిల్లాలో ఆడవారికే కడుపు కోత మిగులుతోంది. మగవారు వేసెక్టమీ శస్త్రచికిత్సలపై ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో గత ఏడాది మొత్తం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు 1000కిపైగా కాగా అందులో ట్యూబెక్టమీ ద్వారా మాత్రమే జరిగాయి. ప్రభుత్వం ఇటీవల అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకాలను ప్రవేశ పెట్టి సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇస్తుండటంతో ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు ఊహించిన విధంగా పెరిగాయి. కానీ వేసెక్టమీ చికిత్సల కోసం పురుషులు మొగ్గ చూపకపోవడం గమన్హారం. పురుషులు వేసెక్టమీ చేయించుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిసినా జిల్లాలో అత్యధికంగా ఆడవారికే కడుపు కోతలు భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గత ఏడాది కుని గణాంకాలు సైతం ఇదే అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఆడవారి శస్త్రచికిత్సల్లో పురుషులు 1 శాతం కూడ నమోదు చేయకపోవడం గమన్హారం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళలకు ప్రతి సంవత్సరం ట్యూబెక్టమీకి సంబంధించి లక్ష్యాలను నిర్ధేశించుకొని బటన్ హోల్ విధానంలో శస్త్రచికిత్సలను నిర్వహిస్తున్నారు.

అపోహతో ముందుకు రాని మగవారు

మగవారు వేసెక్టమీ చేయించుకుంటే వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందనే అపోహ గ్రామీణుల్లో నెలకొంది. వారిలో పని చేసే సామర్థ్యం తగ్గుతుందనే అభిప్రాయం గ్రామీణ ప్రజల్లో ఉంది. నేటి ఆధునిక వైద్య విధానంలో అనూహ్య మార్పులు వచ్చాయి. పురుషులు వేసెక్టమీ చేయించుకుంటే అదేరోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. మరుసటి రోజు నుంచి యథావిధిగా వారి వ్యవహారాలు చక్క దిద్దుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు. గతంలో వేసెక్టమీకి కుట్లు, కోతలుండేవి. ప్రస్తుతం కోత, కుట్లు లేకుండానే ఎస్వీ (నాన్ స్కాల్‌పెల్ వేసెక్టమీ) పద్దతిలో కుని నిర్వహిస్తున్నారు. ఆడవారికి ట్యూబెక్టమీ చేస్తే మొదటి వారం అధికంగా తర్వాత స్వల్పంగా విశ్రాంతి అవసరం ఉంటుంది. మగవారు వేసెక్టమీ చేయించుకోవడంతో జీవిత భాగస్వామికి ఇదో కానుకగా భావించొచ్చు.

జిల్లాలో వేసెక్టమీ శస్త్ర చికిత్సలను నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి ఏడాది వేసెక్టమీ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ మగవారికి అవగాహన కల్పిస్తున్నారు. రోజుకో మండలంలో వైద్యాధికారులు, సిబ్బంది ర్యాలీలు నిర్వహిస్తూ ఆడవారితో పోల్చుకుంటే మగవారే కుని శస్త్రచికిత్సలు చేయించుకోవడం శ్రేయస్కరమని అవగాహన కల్పిస్తున్నారు. కుని శస్త్రచికిత్సలతో శరీరం పట్టుతత్వం, శ్రమించడం, దాంపత్య జీవనానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కానీ అపోహతో మగవారు శస్త్ర చికిత్సలకు మొగ్గు చూపకపోవడంతో ఏడాది కాలాన్ని పరిశీలిస్తే ఒక్క శాతమైనా నమోదు కాలేదు.

- జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 20, ఉప కేంద్రాలు 154, సామాజిక ఆసుపత్రులు 2, జిల్లా ప్రాంతీయ ఆసుపత్రి 1, కుని శస్త్రచికిత్సలు 1000కిపైగా, వేసెక్టమీ నమోదు కాలేదు.

అవగాహన కల్పిస్తున్నాం



జిల్లాలో పురుషులు వేసెక్టమీ శస్త్రచికిత్సలకు ముందుకు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నాం. ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలున్న అర్హులైన వారిని గుర్తించి వేసెక్టమీకి ప్రోత్సహిస్తున్నాం. మండలా ల వారీగా వైద్య సిబ్బంది ప్రచారం కల్పిస్తున్నారు. గ్రామాల్లో ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తల ద్వారా వేసెక్టమీపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నా ప్రయోజనం లేకపోతుంది. వేసెక్టమీ చేయించుకుంటే పని చేసేందుకు స్థోమత లేకపోవడం, దాంపత్య జీవనంలో ఇబ్బందులు అనే అపోహలతో మగవారు శస్త్రచికిత్సలకు ముందుకు రావడం లేదు. ఈ ఏడాది కాలన్ని పరిశీలిస్తే ఒక శాతమైనా నమోదు కాలేదు. ఇతరాత్ర జిల్లాలు వరంగల్, కరీంనగర్, ఖమ్మంలోమ పరిశీలిస్తే వందలాది మంది వేసెక్టమీ శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు.

- దశరథ్‌నాయక్, డీఎంఅండ్‌హెచ్‌వో, వికారాబాద్

ఆవుపాలతో ఆరోగ్యం..!



బషీరాబాద్ : ఆరోగ్యంగా ఉన్న పశువు నుంచి వచ్చే పాలు మనిషికి అన్ని విధాలా ఆరోగ్యకరం. ఆవు ఈనిన ఐదవ రోజు నుంచి పొదుగు నుంచి పితికిన వాటిని ద్రావణి పాలు అంటారు. సంపూర్ణ ఆహారం, రెండు పూటల గ్లాసెడు పాలు తాగితే ఆనందంగా ఉంటారు. పాలు చాలా చౌక ఔషదం కూడా. ఆవు పాలలో వెన్నశాతం మొత్తం ఘన పదార్థమే. వెన్న శాతం తక్కువ కూడా. గేదే పాల కంటే ఆవుపాలు తేలిగ్గా జీర్ణమవుతాయి. ఆవుపాలు దాదాపు తల్లి పాలతో సమానం. ఆవు పాలు పోషక విలువలు కలిగి ఉండి పసిపిల్లలు, యువత, గర్భిణీలు, వయోదికులు పాల పదార్థలను తీసుకోవడం వల్ల శరీరాన్ని, మనస్సును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని పశు సంవర్ధకశాఖ బషీరాబాద్ వైద్యాధికారి అతిరాం తెలిపారు.

పాలలో ఉండే పదార్థాలు..

ఆవు పాలు ఏరోటిన్ అనే రంగు పదార్థం కలిగి ఉండటం వల్ల లేత పసుపు రంగులో ఉంటాయి. ఆవు పాలలో తక్కువ శాతం ఘన పదార్థాలు ఉండటం వల్ల పలుచగా ఉంటాయి. స్వచ్ఛమైన పాలలో సుమారు 83 నుంచి 89 శాతం వరకు నీరు ఉంటుంది. 11 నుంచి 17 శాతం వరకు ఘన పదార్థాలు ఉంటాయి. పాలలో ఉండే ముఖ్యమైన పదార్థాలు కొవ్వు, మాంసకృత్తులు, పిండి పదార్థాలు, ఖనిజ లవణ మిశ్రమం, వాతావరణ పరిస్థితులను బట్టి గణ పదార్థాల శాతం ఎక్కువ, తక్కువగా ఉంటుంది. ఆవు పాలలో చిన్నసైజు గల వెన్న బుడగల శాతం ఎక్కువగా ఉండటం వల్ల తేలిగ్గా జీర్ణమవుతాయి. పాలలో కెసీన్, అల్బుమిన్, గ్లోబ్యుమిన్ మాంస కృత్తులు ఉంటాయి. 85 శాతం నుంచి 95 శాతం కెసీన్ ఉంటుంది. ఈ రకమైన ప్రోటీన్ పాలలో మాత్రమే ఉంటుంది. మనిషి ఆరోగ్యంగా ఉండడానికి ప్రోటీన్‌లు ఎంతో అవసరం. శాఖాహారులు పాల నుంచి మంచి ప్రోటీన్‌లు పొందవచ్చు. ఈ పాలలో పిండి పదార్థాలు కలిగి ఉంటాయి.

పూడూర్‌లో నావికాదళ రాడార్ కేంద్రం

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

దామగుండం అటవీ ప్రాంతంలో 2900 ఎకరాల్లో ఏర్పాటు

తొలిదశలో 1300 ఎకరాలకు ఆమోదం

రూ.1800 కోట్లతో భారీ ప్రాజెక్టు



రాడార్ కేంద్రంలోకి వెళ్లనున్న దామగుండం పుష్కరిణి



ఏర్పాటు చేసిన హద్దులు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) : వికారాబాద్ జిల్లా ఓ ప్రతిష్టాత్మకమైన జాతీయ ప్రాజెక్టుకు వేదిక కాబోతోంది. దేశ నావికాదళ రక్షణ విభాగంలో అత్యంత కీలకమైన రాడార్ కేంద్రం జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నారు. పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో భారత నావికాదళ రాడార్ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దామగుండం చుట్టూ ఉన్న అటవీ శాఖ భూముల్లో 2900 ఎకరాల విస్తీర్ణంలో ఈ రాడార్ కేంద్రం ఏర్పాటు కాబోతోంది. ఈ కేంద్రం ఏర్పాటుకు రూ.1800 కోట్లు వెచ్చించనున్నారు. నావికాదళ రాడార్ కేంద్రం ఏర్పాటుతో వికారాబాద్ జిల్లాకు దేశ చిత్రపటంలో ఓ ప్రత్యేక గుర్తింపు రాబోతోంది. దేశ భద్రతకు సంబంధించిన రాడార్ కేంద్రం దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో గత ఎనిమిదేళ్లుగా అపరిష్కృతంగా మారిన సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. తెలంగాణ రాష్ట్రానికి తలమానికం కానున్న నావికాదళం రాడార్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రక్రియ 2011-12లో ప్రారంభం కాగా, 2015లో ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. ప్రస్తుతం తమిళనాడులో రాడార్ కేంద్రం ఉండగా, మరొక కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా దామగుండంలో ఏర్పాటు చేయనున్నారు.

విదేశీ క్షిపణులకు అందనంత దూరం..

చైనా, పాకిస్తాన్ దేశాల్లోని క్షిపణుల కక్ష్యకు అందనంత దూరంలో ఈ ప్రాంతం ఉండడం, అందులోనూ అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడ రాడార్‌కేంద్రం ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. దామగుండంలో రాడార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం రిజర్వు ఫారెస్ట్ ఆధీనంలో ఉన్న 2,900 ఎకరాల భూములను గుర్తించిన నావికాదళం అధికారులు ఆ భూములను తమకు అప్పగించాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

దామగుండం క్షేత్రం కనుమరుగు

నావికాదళ రాడార్ కేంద్రం ఏర్పాటుతో దామగుండంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం త్వరలో కనుమరుగు కాబోతోంది. దామగుండంలో రాడార్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో ఆ దేవాలయాన్ని పూడూరులో పునర్ నిర్మించాలని నిర్ణయించారు.



శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం

చుట్టూ పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన ఈ దేవాలయ పుష్కరిణిలోని నీటిని తాకితే యమగండం తప్పుతుందనే విశ్వాసం భక్తుల్లో ఉంది. ఈ దేవాలయం నాలుగు శతాబ్దాల కింద ఏర్పాటైనట్లు స్థల పురాణం వివరిస్తోంది.

రామలింగేశ్వరునికి వేరేచోట గుడి నిర్మాణం

నావికాదళం రాడార్ కేంద్రం ఏర్పాటుకు ప్రారంభంలో పూడూరు గ్రామ ప్రజలు అంగీకరించలేదు. రాడార్ కేంద్రం ఏర్పాటైతే దామగుండంలో వెలసిన పురాతన దేవాలయమైన శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకునే అవకాశం కోల్పోతామని అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానికులకు వివిధ రూపాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయనే విషయాన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు గ్రామ ప్రజలకు నచ్చజెప్పినా వారు వినిపించుకోలేదు. దీంతో జాప్యం ఏర్పడింది. గత ఏడాది ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రామలింగేశ్వరుడిని దర్శించుకునేందుకు ప్రజలకు అనుమతించాలని గ్రామస్థులు షరతు విధించారు. పండగలు, ప్రత్యేక ఉత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక మార్గం ద్వారా అనుమతించాలని మొదట్లో అధికారులు భావించినా తరువాత ఆ ప్రతిపాదనను విరమించుకున్నారు. రక్షణ శాఖ పరిధిలోకి వచ్చే ఈ కేంద్రంలోకి ఇతరులు ప్రవేశించేందుకు అనుమతి ఉండదనే విషయం స్పష్టం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆలయాన్ని మరోచోట కొత్తగా నిర్మించేందుకు అయ్యే ఖర్చు భరిస్తామంటూ నావికాదళ అధికారులు ముందుకు వచ్చారు. దీంతో గత మే నెలలో నిర్వహించిన గ్రామసభలో పూడూరులో కొత్తగా దేవాలయం నిర్మాణం కోసం రూ.5 కోట్లు కేటాయించేందుకు అధికారులు అంగీకరించారు. అవసరమైన స్థలం ఎంపిక చేసుకోవాలని వారు గ్రామస్థులకు సూచించారు. అంతేకాకుండా పూడూరు గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. దీంతో ప్రాజెక్టు ఏర్పాటుకు అడ్డంకులన్నీ తొలగిపోయాయి.

ప్రక్రియ ప్రారంభం

దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించిన నావికాదళ రాడార్ కేంద్రం దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తదుపరి ప్రక్రియ ప్రారంభించేందుకు సన్నాహాలు చేపడుతున్నారు. ఈ ప్రాంతం రాష్ట్ర రాజధాని నుంచి 60 కిలోమీటర్ల దూరం ఉండడంతో పాటు సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండడంతో నావికాదళం రాడార్ కేంద్రం ఏర్పాటుకు అనువైనదిగా గుర్తించారు. 2900 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించినప్పటికీ తొలిదశలో 1300 ఎకరాల్లో పనులు ప్రారంభించేందుకు వీలుగా అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతులు ఇచ్చింది. దీంతో మార్గం సుగమమైంది. ఇది వరకే ప్రభుత్వం రూ.127 కోట్లు కేటాయించింది. గుర్తించిన భూములకు హద్దులు ఏర్పాటు చేశారు. వికారాబాద్ మండలంలోని గుడుపల్లి, పరిగి మండలంలోని నస్కల్, పూడూరు మండలంలోని గొంగుపల్లి, మన్నేగూడ, తిర్మలాపూర్, రాకంచర్ల తదితర గ్రామాల శివార్లలో హద్దులు కూడా ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ, అటవీ, నావికా దళ ఉన్నతాధికారులు దామగుండం అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు.

దామగుండంలో ఎందుకంటే..

వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, దామగుండం అటవీ ప్రాంతం సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో ఉండడంతో నావికాదళ రాడార్ కేంద్రం ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఎత్తయిన ప్రదేశం కావడంతో రాడార్ ద్వారా సముద్ర మార్గాన్ని వీక్షించేందుకు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ ఏర్పాటు చేసే రాడార్ కేంద్రం ద్వారా సముద్ర గర్భంలోని జలంతర్గాముల కదలికలను పసిగడుతూ తదనుగుణంగా చర్యలు తీసుకోనున్నారు. శతృ దేశాలకు చెందిన జలంతర్గాములు, నౌకలు మన దేశతీర ప్రాంతంలో అడుగు పెట్టకుండా ఎప్పటికప్పుడు ఈ కేంద్రం ద్వారా పర్యవేక్షించనున్నారు. తీర ప్రాంత రక్షణకు సంబంధించిన సంకేతాలు ఇక్కడి నుంచే వెళతాయి. ఈ మేరకు పటిష్టవంతమైన వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. రాడార్ కేంద్రం ఏర్పాటుతో జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించే అవకాశం ఉంది.

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీష్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమివ్వనున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికోరిన్(తమిళనాడు)
డి) పనాజీ(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ ధుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యాలయాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కున్హర్ నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123

31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?



ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం టబ్‌మన్

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ యాడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి షర్మాకే బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఉద్యోగాలు

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు: ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత: బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో: 01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం: సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.

So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

